RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా నిజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY నిజం మా నిజన్ 18వ వసంతంలోకి

KARIMNAGAR VOLUME:17 ISSUE:356 THURSDAY,APRIL ,23,2026 PAGES:20 COST: 5 /-

కరీంనగర్ సంపుటి :17 సంచిక :356 గురువారం , ఏప్రిల్ 23, 2026, పేజీలు -20 వెల :5/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## కాళేశ్వరం పై ఎవ్వరికీ క్లీన్ చిట్ ఇవ్వలేదు



తెలంగాణ పత్రిక ప్రతినిధి

కాళేశ్వరం ప్రాజెక్టులో తెలంగాణ హైకోర్టు ఎవరికీ క్లీన్ చిట్ ఇవ్వలేదని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. జస్టిస్ ఘోష్ కమిషన్ ఏర్పాటు సరైందని హైకోర్టు అభిప్రాయం వ్యక్తం చేసిందని తెలిపారు. సీబీఐకి ఘోష్ కమిషన్ పంపిన రిపోర్టుల్లో ఎవరి పేర్లను మెన్షన్ చేయలేదని చెప్పుకొచ్చారు.సీఎం రేవంత్‌రెడ్డితో మంత్రి ఉత్తమ్ బుధవారం భేటీ అయ్యారు. - మిగతా2లో

## ఆర్టీసీ సమ్మెతో బస్సులకు రెస్ట్

### డిపోల ముందు ధర్నాలతో కార్మికుల నిరసన

తెలంగాణ పత్రిక ప్రతినిధి

చాలాలకాలం తరవాత ఆర్టీసీ బస్సులు సేదదీరుతున్నాయి. సమ్మె కారణంగా అన్ని బస్సులు ఆయా డిపోలకే పరిమితం అయ్యాయి. తెలంగాణ వ్యాప్తంగా ఆర్టీసీ కార్మికుల సమ్మె కొనసాగుతోంది. ప్రభుత్వంతో చర్చలు విఫలం కావడంతో మంగళవారం అర్ధరాత్రి నుంచి ఆర్టీసీ కార్మికులు సమ్మెకు దిగారు. దీంతో బస్ డిపోల్లో ఆర్టీసీ బస్సులు నిలిచిపోయాయి. డిపోల వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. సమ్మెతో రాష్ట్రవ్యాప్తంగా ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. పలు చోట్ల ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తున్నారు.కార్మికుల సమ్మెతో పెద్దపల్లిలో 150 బస్సులు డిపోనకే పరిమితమయ్యాయి. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో ఆర్టీసీ డిపో ఎదుట కార్మికులు ఆందోళన చేపట్టారు. - మిగతా2లో



## సైబర్ నేరాలు పెరుగుతున్న వేళ

### ఆర్‌బిఐ గవర్నర్ మల్హోత్రాకు సిపి సజ్జన్నార్ లేఖ

తెలంగాణ పత్రిక ప్రతినిధి

సైబర్ నేరాలను అరికట్టాలంటే బ్యాంకింగ్ వ్యవస్థలో సమూల ప్రక్షాళన అవసరమని హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ పేర్కొన్నారు. సైబర్ ముఠాలకు 'మ్యూల్ అకౌంట్లు' వరంగా మారుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. నగర పోలీసులు చేపట్టిన 'ఆపరేషన్ ఆక్టోపస్' దర్యాప్తులో వెలుగుచూసిన అంశాల ఆధారంగా బ్యాంకింగ్ వ్యవస్థలోని లోపాలను వివరిస్తూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ - మిగతా2లో



## సమ్మెతో సమస్యలు పరిష్కారం కావు

తెలంగాణ పత్రిక ప్రతినిధి

ఆర్టీసీ సమ్మెను విరమించాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. సమస్యలకు సమ్మె పరిష్కారం కాదని ఆయన సూచించారు. సమస్యల పరిష్కారానికి నలుగురు అధికారులతో కమిటీ ఏర్పాటు చేసిందని.. 4 వారాల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశించామని తెలిపారు. కమిటీల పేరుతో కాలయాపన చేస్తామనడం - మిగతా2లో



## కాళేశ్వరం కథ ముగియలేదు



తెలంగాణ పత్రిక ప్రతినిధి

కాళేశ్వరంపై తెలంగాణ హైకోర్టు క్లీన్ చిట్ ఇవ్వలేదని.. బీఆర్ఎస్ నేతలు ఎందుకు సంబరాలు చేసుకుంటున్నారని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. హైకోర్టు తీర్పు సీబీఐ విచారణకు అడ్డంకి కాదన్నారు. హైకోర్టు తీర్పును పూర్తిగా అధ్యయనం చేశాక భవిష్యత్తు కార్యాచరణ పై నిర్ణయం తీసుకుంటా - మిగతా2లో

## కాళేశ్వరం ప్రాజెక్టు పై కెసిఆర్,హరీష్‌లకు ఊరట

తెలంగాణ పత్రిక ప్రతినిధి

కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు సంబంధించి మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావుకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. కాళేశ్వరం పై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికను ధర్మాసనం నిలిపివేసింది. జస్టిస్ ఘోష్ కమిషన్ చట్టబద్ధమేనని న్యాయస్థానం తెలిపింది. అయితే రిపోర్ట్ ఆధారంగా చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. దీంతో పిటిషనర్లు కేసీఆర్, హరీశ్ రావుతో పాటు స్మిత సబర్వాల్, ఎస్‌కే జోషికి ఊరట - మిగతా2లో




## మాజీ సిఎం నాదెండ్ల భాస్కర రావు మృతి

తెలంగాణ పత్రిక ప్రతినిధి

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కర్ రావు (90) కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న భాస్కర్ రావు ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. 1935 జూన్ 23న గుంటూరులో జన్మించిన నాదెండ్ల భాస్కర్ రావు 1978లో విజయవాడ ఈస్ట్ నుంచి పోటీ చేసి తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 1978 నుంచి 1989 వరకు ఎమ్మెల్యేగా కొనసాగారు. 1986 ఆగస్ట్ 16 నుంచి సెప్టెంబర్ 16 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎంగా బాధ్యతలు నిర్వర్తించారు.



## ఎన్ని కుట్రలు పన్నినా న్యాయం గెలిచింది

తెలంగాణ పత్రిక ప్రతినిధి

ఎవరెన్ని కుట్రలు చేసినా న్యాయస్థానాల్లో అంతిమంగా ధర్మం జయిస్తుందని, సత్యం నినదిస్తుందని ఈరోజు మరోసారి నిరూపితమైందని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు సంబంధించి పీసీ ఘోష్ నివేదిక పై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు పై సోషల్ మీడియా ఎక్స్ వేదికగా - మిగతా2లో



## హైకోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు

తెలంగాణ పత్రిక ప్రతినిధి

కాళేశ్వరం అవినీతి విచారణలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విఫలమైందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి ఆరోపించారు. కాళేశ్వరం అవకతవకలపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకల పై ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికకు - మిగతా2లో



## రాజకీయ కుట్రలు పక్కన పెట్టి రైతన్నల కోసం పని చేయండి

తెలంగాణ పత్రిక ప్రతినిధి

కూలింది.. కాళేశ్వరం కాదని, కాంగ్రెస్ చేసిన కుట్రలని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు అంశంలో జస్టిస్ పీసీ ఘోష్ ఇచ్చిన నివేదిక పై బుధవారం హైకోర్టు ఇచ్చిన తీర్పు పై బీఆర్ఎస్ పార్టీ హర్షం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలోనే కేటీఆర్ తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. - మిగతా2లో



## సైబర్ నేరాలు పెరుగుతున్న వేళ

-మొదటిపేజీ తరువాయి

ఖాతాల ప్రారంభంలో కేవైసీ ధ్రువీకరణలో జరుగుతున్న నిర్లక్ష్యం ప్రధాన సమస్యగా ఉందని సీపీ పేర్కొన్నారు. బ్రాంచ్ స్థాయి అధికారులపై జవాబుదారీతనం నిర్ధారిస్తూ అన్ని వాణిజ్య బ్యాంకులకు కఠిన ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఆర్బీఐ మార్గదర్శకాల అమలుపై తక్షణమే సిస్టమిక్ ఆడిట్ నిర్వహించాలని సూచించారు. ప్రజల సొమ్మును కాపాడాల్సిన కొంతమంది బ్యాంకు అధికారులే సైబర్ నేరగాళ్లతో కుమ్మక్కవుతున్నారని పేర్కొన్నారు. మహారాష్ట్రలోని నాసిక్‌లో ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ లో జరిగిన ఘటనను ప్రస్తావిస్తూ కేవైసీ వెరిఫికేషన్‌లో జరిగిన లోపాలు భద్రతా వైఫల్యానికి నిదర్శనమని తెలిపారు. సైబర్ నేరాలకు సహకరించిన బ్యాంకు అధికారులను గుర్తించి ఆర్బీఐకి నివేదించివారిని శాశ్వతబ్లాక్‌లిస్ట్‌లో చేర్చాలని సూచించారు. మ్యూల్ అకౌంట్లపై నిరంతర పర్యవేక్షణ కోసం ఆర్బీఐ, బ్యాంకులు, పోలీసుల తో కూడిన జాయింట్ వర్కింగ్ గ్రూప్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

## సమ్మెతో సమస్యలు పరిష్కారం కావు

-మొదటిపేజీ తరువాయి

ఆర్టీసీ కార్మికులు లేవనెత్తిన 32 అంశాల్లో 29 అంశాలకు ప్రభుత్వం నుంచి ఎటువంటి వ్యతిరేకత లేదని పొన్నం ప్రభాకర్ తెలిపారు. అవన్నీ వెంటనే పరిష్కారమయ్యే అంశాలని పేర్కొన్నారు. ఆర్టీసీ విలీనం, గుర్తింపు సంఘాల ఎన్నికలు రెండు పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. ఈ రెండు అంశాల్లో పలు సాంకేతిక అంశాలు చరించాల్సి ఉందన్నారు. వీటిపై అధ్యయనం చేసేందుకే నాలుగు వారాల గడువు అడిగామని వివరించారు. ఈ రెండు అంశాలు కూడా సీఎం, డిప్యూటీ సీఎం దగ్గర చర్చిస్తామని అన్నారు. ఆర్టీసీ విలీనం ఆలస్యమైనప్పటికీ.. ఉద్యోగులకు ఒకటో తారీఖు జీతాలు వస్తున్నాయని పొన్నం ప్రభాకర్ తెలిపారు. గుర్తింపు సంఘాల ఎన్నికల విషయంలో నాయకుల మధ్య అంతర్యుద్ధం, నాయకత్వ అంశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఆర్టీసీ ఇప్పుడిప్పుడే కోలుకుంటుందని.. అన్ని అంశాలను పరిష్కరిస్తామని చెప్పారు. మిమ్మల్ని ఎవరూ అడ్డుకోరని.. ప్రజాస్వామ్య పద్ధతిలో మీ నాయకులు నిరసన తెలపవచ్చని.. ప్రజలపై ఒత్తిడి తీసుకురావచ్చని అన్నారు. అయితే పేద ప్రజల ప్రయాణాలకు ఇబ్బంది కలగజేయవద్దని విజ్ఞప్తి చేశారు.

## కాళేశ్వరం కథ ముగియలేదు

-మొదటిపేజీ తరువాయి

కాళేశ్వరం కమిషన్ నివేదికను హైకోర్టు తప్పుబట్టలేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విజిలెన్స్ కమిషన్ విచారణ చేసి ఇచ్చిన నివేదికను కూడా హైకోర్టు తప్పుపట్టలేదన్నారు. లక్ష కోట్లు పెట్టి కట్టిన ప్రాజెక్ట్ కూలిపోయిందని.. లక్ష కోట్లు వృథా చేశారని టీపీసీసీ చీఫ్ మండిపడ్డారు. కమీషన్ల కక్కుర్తి వల్లే కాళేశ్వరం కూలిందని ఆరోపించారు. కాళేశ్వరంలో అవినీతి జరిగిందని, ఏటీఎంలా మారిందని అమిత్ షా, నడ్డా చేసిన వ్యాఖ్యలు వాస్తవం కాదా కిషన్ రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు. హైకోర్టు చెప్పిన కొన్ని అంశాలను చూసి సంబరాలు చేసుకుంటున్నారని బీఆర్ఎస్‌పై మహేశ్ గౌడ్ మండి పడ్డారు. పీసీగోష్ రాష్ట్ర ప్రభుత్వానికి సమగ్ర నివేదిక అందించారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉన్న ఎన్‌డీఎస్‌ఏ కూడా రిపోర్ట్ ఇచ్చిందన్నారు. కాళేశ్వరంలో నిర్మాణ లోపాలు ఉన్నాయని ఎన్‌డీఎస్‌ఏ చెప్పిందని తెలిపారు. హైకోర్టు ఎక్కడా కూడా బీఆర్ఎస్ అవినీతికి పాల్పడ లేదని చెప్పలేదన్నారు. బీఆర్ఎస్ హయాంలో కట్టిన ప్రాజెక్ట్ వారి హయాం లోనే కూలిందన్నారు. ఆలస్యమైనా దోషులు జైలుకు వెళ్లక తప్పదని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

## హైకోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు

-మొదటిపేజీ తరువాయి

కాళేశ్వరం ప్రాజెక్టులో భారీ అవినీతి జరిగినట్లు ఆధారాలు ఉన్నప్పటికీ.. వాటిని చట్టపరంగా సమర్థవంతంగా కోర్టు ముందు ప్రవేశపెట్టడంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ధ్వజమెత్తారు. చట్టపరమైన ప్రమాణాలకు అనుగుణంగా తగిన ఆధారాలను సమర్పించలేకపోవడం వల్ల, కమిషన్ నివేదిక ఆధారంగా తదుపరి చర్యల విషయంలో కోర్టు ఇచ్చిన తీర్పు ప్రభుత్వ నిర్లక్ష్యానికి, అసమర్థతకు నిదర్శనమని విమర్శించారు. కాంగ్రెస్ మాటల ప్రభుత్వమే తప్ప చేతల ప్రభుత్వం కాదని మరోసారి నిరూపితమైందని ఎద్దేవా చేశారు. రాష్ట్ర హైకోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టులాంటిదని కిషన్‌రెడ్డి విమర్శించారు. అధికారంలోకి రాగానే.. కేసీఆర్, వారి కుటుంబ సభ్యులు, మంత్రులు, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చేసిన అవినీతిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎన్నికల సమయంలో కాంగ్రెస్, రేవంత్‌రెడ్డి పెద్ద పెద్ద హామీలు ఇచ్చారని ప్రస్తావించారు. కానీ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు పూర్తికావొస్తున్నా.. ఏ ఒక్క అవినీతి, అవకతవకలపై సమగ్ర దర్యాప్తు ఎందుకు చేపట్టలేదని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో వేల కోట్ల రూపాయల అవినీతి జరిగిందని సీఎం అన్నారని చెప్పారు.

## రాజకీయ కుట్రలు పక్కన పెట్టి రైతన్నల కోసం పనిచేయండి

-మొదటిపేజీ తరువాయి

హైకోర్టు తీర్పు కాంగ్రెస్ కుట్రలకు చెంపపెట్టు అని కేటీఆర్ అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ సర్కార్ రాజకీయ కుట్రలు పక్కన పెట్టి రైతన్నల కోసం పని చేయాలని హితవు పలికారు. అది పీసీ ఘోష్ కమిషన్ కాదు, ముమ్మాటికీ పీసీసీ నివేదిక అని మేము ముందు నుంచి చెబుతుంది అక్షరాల నిజమని తేలిపోయిందన్నారు.. కేసీఆర్ పై దుష్ప్రచారం చేసిన వారి చెంప చెళ్లుమనించే విధంగా హైకోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. ఇవాళ గెలిచింది.. తెలంగాణ ప్రజలు, రైతులు, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో కృషి చేసిన ఇంజినీర్లు. మూడేళ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరంపై దుష్ప్రచారం చేసింది. ఇవాళ తెలంగాణలో పారుతున్న ప్రతినీటి బొట్టు కేసీఆర్ కృషే. భూమి పై గోదావరి పారినన్ని రోజులూ కేసీఆర్ చరిత్రను ఎవరూ చెరిపి వేయలేరు. అది పీసీ ఘోష్ కమిషన్ కాదు, పీసీసీ నివేదిక అని నేను అప్పుడే చెప్పాను. హైకోర్టు తీర్పుతో అందరికీ ఇవాళ జ్ఞానోదయం కలిగి ఉంటుంది. కాళేశ్వరం కచ్చితంగా తెలంగాణకు వరప్రదాయని. రాష్ట్రంలో చెక్‌డ్యామ్‌లను బాంబులు పెట్టి పేలుస్తున్నారు. ఈ విషయంలో కేంద్రం ఏం చేస్తోంది? మేడిగడ్డలో ఏం జరిగిందో విశ్రాంత జడ్జితో మళ్లీ విచారణ జరిపించాలని కేటీఆర్ అన్నారు.

# ఆర్టీసీ సమ్మెతో బస్సులకు రెస్ట్

-మొదటిపేజీ తరువాయి

ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో హైదరాబాద్ నగరంలో బస్సులన్నీ డిపోలకే పరిమితమయ్యాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో నగరంలోని పలు ప్రాంతాల్లో ఆర్టీసీ అద్దె బస్సులను నడుపుతోంది. కండక్టర్ లేకుండా వీటిని తిప్పుతోంది. మరోవైపు బస్సులు లేక పలు చోట్ల ప్రైవేట్ వాహనాలను ప్రయాణికులు ఆశ్రయిస్తున్నారు. అన్ని జిల్లాల వ్యాప్తంగా అర్ధరాత్రి నుంచే బస్సులను డిపోలకు పరిమితం చేశారు. రహదారులపై బైఠాయించి తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉదయం నుంచి బస్సులన్నీ నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా హైదరాబాద్ వంటి మహానగరంలో దాదాపు రోజుకు 25 లక్షల మంది ప్రజా రవాణాను వినియోగిస్తున్నారు. ఇదే అదనుగా వారు అధిక ఛార్జీలను వసూలు చేస్తున్నారు.కరీంనగర్‌లో ఆర్టీసీ బస్సు ప్రమాదానికి గురైంది. ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో ప్రైవేటు డ్రైవర్‌తో నడిపిస్తున్న అద్దె బస్సు లారీని ఢీకొట్టింది. కరీంనగర్‌లోకి కోతిరాంపూర్ బైపాస్ వద్ద బస్సు అదుపు తప్పడంతో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఆర్టీసీ బస్సు ముందు భాగం పూర్తిగా ధ్వంసమైంది. పలువురు ప్రయాణికులు గాయపడ్డారు. కాగా, శిక్షణ లేని డ్రైవర్లతో బస్సులు నడిపిస్తుండటం వల్లనే ఈ ప్రమాదం జరిగిందని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. టీజీఎస్ ఆర్టీసీ కార్మికుల సమ్మెతో హైదరాబాద్ మెట్రో రైల్ అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. మెట్రో రైళ్ల సంఖ్య, ఫ్రీక్వెన్సీ పెంచాలని నిర్ణయించారు. ఆర్టీసీ సమ్మె ముగిసేవరకూ 56 మెట్రో రైళ్లను నడపనున్నట్లు అధికారులు వెల్లడించారు. మియాపూర్– ఎల్.బి.నగర్ కారిడార్‌లో 4 నిమిషాల 20 సెకన్ల విరామంతో, అలాగే నాగోల్– రాయదుర్గం కారిడార్‌లో 3 నిమిషాల 40 సెకన్ల విరామంతో రోజంతా గరిష్ఠంగా 56 రైళ్లను నడపనున్నట్లు తెలిపారు. చివరి మెట్రో రైలు సర్వీస్ రాత్రి 11 గంటల తర్వాత కూడా పొడిగించేలా చర్యలు చేపట్టినట్లు మెట్రో అధికారులు పేర్కొన్నారు. అయితే, కార్మికుల సమ్మెతో నగరవాసులు మెట్రో రైళ్లపై ఆధారపడాల్సి వచ్చింది. ఉదయం నుంచి రైళ్లన్నీ కిక్కిరిసిపోతున్నాయి. నగరంలోని వివిధ ప్రాంతాలకు వెళ్లేందుకు తండోపతండాలుగా మెట్రోస్టేషన్లకు తరలివస్తున్నారు. పెరిగిన ప్రయాణికుల రద్దీ దృష్ట్యా 56 మెట్రో రైళ్లను నడపాలని అధికారులు నిర్ణయించారు. మరోవైపు కార్మికుల సమ్మె పై ప్రభుత్వం సానుకూలంగా ఉందని ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి తెలిపారు.

# కాళేశ్వరం పై ఎవ్వరికీ క్లీన్ చిట్ ఇవ్వలేదు

-మొదటిపేజీ తరువాయి

ఈ సమావేశంలో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్, హైకోర్ట్ తీర్పుపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మీడియాతో చిట్ చాట్ చేశారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఏర్పాటుకు ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 6ను కొట్టివేయాలని పిటిషనర్లు హైకోర్టును ఆశ్రయించారని... కానీ జ్యుడిషియల్ కమిషన్ ఏర్పాటును హైకోర్టు తప్పుపట్టలేదని స్పష్టం చేశారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నియామకాన్ని పూర్తిగా సమర్థించిందని తెలిపారు. కమిషన్ ఫైండింగ్స్‌ను కూడా హైకోర్టు తప్పుపట్టలేదని చెప్పుకొచ్చారు. కమిషన్ ఆఫ్ ఎంక్వైరీ చట్టం 1952లోని సెక్షన్ 3 ప్రకారం జీవో ఎంఎస్ నంబర్ -6 ద్వారా ఏర్పాటు చేసిన విచారణ కమిషన్ రాజ్యాంగబద్ధమేనని న్యాయస్థానం స్పష్టం చేసిందని పేర్కొన్నారు. కమిషన్ ఏర్పాటు అధికార పరిధిని మించింది కాదని.. అసమంజసం కాదని, అక్రమం కాదని కూడా న్యాయస్థానం స్పష్టం చేసిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. జ్యుడిషియల్ కమిషన్ విచారణ నివేదికలో కొందరు బాధ్యులపై చేసిన నిర్ధారణలపై హైకోర్టు అభ్యంతరం తెలిపిందని చెప్పారు. పిటిషనర్లకు నిర్ణీత ఫార్మాట్ ప్రకారం నోటీసు ఇవ్వలేదనే టెక్నికల్ అంశాన్ని తప్పుపట్టిందన్నారు. జ్యుడిషియల్ కమిషన్ విచారణ నివేదిక ఆధారంగా వారిపై చర్యలు తీసుకోవద్దని పిటిషనర్లకు రిలీఫ్ ఇచ్చిందని చెప్పారు. ఇప్పటికే తమ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన లోపాలు, అవకతవకలపై సీబీఐతో విచారణ చేపట్టాలని నిర్ణయించిందని అన్నారు. సీబీఐకు లేఖ రాశామని ప్రస్తావించారు. ఈ రోజు వెలువడిన హైకోర్టు తీర్పు సీబీఐ విచారణకు అడ్డంకి కాదని.. న్యాయస్థానం ఎవరికీ క్లీన్ చిట్ ఇవ్వలేదని స్పష్టం చేశారు. హైకోర్టు పూర్తి తీర్పును పరిశీలించిన తర్వాత తదుపరి చర్యలపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోయిందని ముమ్మాటికీ నిజమన్నారు. ప్రాజెక్టుకు ఎంచుకున్న సైట్ నుంచి డిజైన్ల నుంచి నిర్మాణాలు, నిర్వహణ అన్నిచోట్ల అవకతవకలు జరిగాయని.. అన్నీ లోపాలే ఉన్నాయని.. బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వారికి నోటీసులు ఇవ్వలేదనే కారణంగా, వాళ్లపై కమిషన్ చేసిన రిమార్క్స్ మాత్రమే ఇన్ ఆపరేటివ్‌గా ఉంటాయని హైకోర్టు తెలిపిందని అన్నారు. ఇది పూర్తిగా ప్రొసిజరల్, టెక్నికల్ అంశమని చెప్పుకొచ్చారు. కాళేశ్వరం ప్రజల కళ్లముందే కుంగిపోయిందని.. 2023 అక్టోబర్ 21వ తేదీన మేడిగడ్డ బ్యారేజీలో ఏడో బ్లాక్ కుంగిపోయిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

# కాళేశ్వరం ప్రాజెక్టు పై కెసిఆర్,హరీష్‌లకు ఊరట

-మొదటిపేజీ తరువాయి

అయితే రిపోర్ట్ ఆధారంగా చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. దీంతో పిటిషనర్లు కేసీఆర్, హరీశ్ రావుతో పాటు స్మిత సబర్వాల్, ఎస్‌కే జోషికి ఊరట లభించినట్లైంది. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో అవినీతి జరిగిందంటూ రాష్ట్ర ప్రభుత్వం 2024 మార్చిలో జీవో నంబర్ 6ను జారీ చేస్తూ జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను నియమించింది. అయితే ఘోష్ కమిషన్‌ను సవాల్ చేస్తూ తెలంగాణ హైకోర్టులో మాజీ సీఎం కేసీఆర్, హరీశ్ రావు, స్మిత సబర్వాల్, ఎస్‌కే జోషి పిటిషన్లు దాఖలు చేశారు. దీనిపై న్యాయస్థానంలో సుదీర్ఘంగా విచారణ జరిగింది. ఈ పిటిషన్లపై ఏప్రిల్ 8న వాదనలు ముగియగా తీర్పును హైకోర్టు ఈరోజుకు(ఏప్రిల్ 22) వాయిదా వేసింది. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నంబర్ 6ను సమర్థించిన హైకోర్టు.. జీవో నంబర్ 6ను ఆధారంగా ఏర్పాటైన కమిషన్ నివేదికను అసెంబ్లీలో చర్చ జరగకుండానే మీడియా ముందుకు తీసుకురావడాన్ని న్యాయస్థానం తప్పుబట్టింది. కమిషన్ ఇచ్చిన నివేదికను ఆధారంగా చేసుకుని పిటిషనర్లపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని తెలంగాణ హైకోర్టు తీర్పునిచ్చింది. కాళేశ్వరంపై హైకోర్టు తీర్పుతో కేసీఆర్‌కు ఊరట లభించిందని మాజీ సీఎం అడ్వకేట్ గండ్రమోహన్ రావు తెలిపారు. హైకోర్టు తీర్పుతో కమిషన్ రిపోర్టును చెత్తలో పడేయవచ్చన్నారు. సెక్షన్ 8 కింద విచారణ జరగలేదని చెప్పారు. పీసీ ఘోష్ కమిషన్ ఏర్పాటును హైకోర్టు సమర్థించిందని తెలిపారు. అయితే కమిషన్ రిపోర్టును పరిగణనలోకి తీసుకుని సీబీఐ దర్యాప్తు చేయరాదని న్యాయస్థానం చెప్పిందని కేసీఆర్ అడ్వకేట్ గండ్రమోహన్ రావు వెల్లడించారు.

# మాజీ సిఎం నాదెండ్ల భాస్కర రావు మృతి

-మొదటిపేజీ తరువాయి

1935 జూన్ 23న గుంటూరులో జన్మించిన నాదెండ్ల భాస్కర్ రావు 1978లో విజయవాడ ఈస్ట్ నుంచి పోటీ చేసి తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 1978 నుంచి 1989 వరకు ఎమ్మెల్యేగా కొనసాగారు. 1986 ఆగస్ట్ 16 నుంచి సెప్టెంబర్ 16 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎంగా బాధ్యతలు నిర్వర్తించారు. అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్‌ను పదవీచ్యుతిడిని చేసిన నాదెండ్ల నెలరోజులపాటు సిఎంగా కొనసాగారు. నాదెండ్ల భాస్కర్ రావు మృతిపట్ల సినీ, రాజకీయ ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నాదెండ్ల భాస్కర్ రావు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ సంతాపం తెలియజేశారు. నాదెండ్ల భాస్కర్ రావు కుమారుడు నాదెండ్ల మనోహర్ ప్రస్తుతం జనసేన పార్టీ తరపున ఏపీ మంత్రిగా సేవలందిస్తున్నారని తెలిసిందే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం నాదెండ్ల భాస్కర రావు(90) కన్నుమూశారు. గత నెల రోజులుగా నాదెండ్ల భాస్కరావు మృతి పట్ల మంత్రి కందుల దుర్గేశ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. 'భాస్కరరావు మృతి రాజకీయ రంగానికి తీరని లోటు. ఎంతోమంది నేతలకు రాజకీయ ఓనమాలు నేర్పిన గొప్ప మార్గదర్శి నాదెండ్ల భాస్కర్ రావు. ప్రజా ప్రతినిధిగా భాస్కరరావు చేసిన సేవలు చిరస్మరణీయం. 1980వ దశకంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంలో ఆయన కీలక పాత్ర పోషించారు. స్వల్పకాలం ముఖ్యమంత్రిగా పనిచేసినప్పటికీ, అంతకుముందు మంత్రిగా ఆయనకు పరిపాలనపై గట్టి పట్టు ఉండేది. చట్టసభల పనితీరుపై ఆయనకు అపారమైన అవగాహన ఉంది. గుంటూరు జిల్లా నుంచి రాజకీయ ప్రస్థానం ప్రారంభించి, రాష్ట్ర, జాతీయ స్థాయిలో తనదైన ముద్ర వేశారు' అని మంత్రి కందుల దుర్గేశ్ అన్నారు. మంత్రి నాదెండ్ల మనోహర్ కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నాదెండ్ల భాస్కర్ రావు ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.

# ఎన్ని కుట్రలు పన్నినా న్యాయం గెలిచింది

-మొదటిపేజీ తరువాయి

కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు సంబంధించి పీసీ ఘోష్ నివేదిక పై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సోషల్ మీడియా ఎక్స్ వేదికగా మాజీ మంత్రి స్పందించారు. ఘోష్ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకోవద్దని న్యాయస్థానం స్పష్టం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ రాజకీయ కుట్రలు బట్టబయలు అయ్యాయని, రేవంత్ నిజస్వరూపం హైకోర్టు తీర్పుతో తేటతెల్లం అయ్యిందంటూ హరీశ్ పోస్ట్ చేశారు. 'సత్యమేవ జయతే.. ఎవరెన్ని కుట్రలు చేసినా న్యాయస్థానాల్లో అంతిమంగా ధర్మం జయిస్తుందని, సత్యం నినదిస్తుందని ఈరోజు మరోసారి నిరూపితమైంది. ప్రాథమిక హక్కులు, సహజ న్యాయ సూత్రాలను విస్మరిస్తూ నడిపిన విచారణను ఉన్నత న్యాయస్థానం తప్పుబట్టింది. వ్యక్తిగత ప్రతిష్ఠకు భంగం కలిగించేలా కమిషన్ చేసిన వ్యాఖ్యలు చెల్లవని, ఆ నివేదిక ఆధారంగా ఎలాంటి చర్యలు తీసుకోరాదని స్పష్టంగా తీర్పునిచ్చింది. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వ రాజకీయ కుట్రలు బట్టబయలయ్యాయి. ప్రజా సమస్యలు పక్కనపెట్టి డ్రామాలు ఆడిన రేవంత్ రెడ్డి నిజస్వరూపం హైకోర్టు తీర్పుతో తేటతెల్లం అయ్యింది. ఇప్పటికైనా కక్షసాధింపులు, రాజకీయ దుష్ప్రచారం మానేసి వెంటనే రెండు పిల్లర్ల మరమ్మతులు పూర్తి చేసి తెలంగాణ రైతుల ప్రయోజనాలు కాపాడాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఎవరు ఔనన్నా కాదన్నా... ముమ్మాటికీ కాళేశ్వరం తెలంగాణకు ప్రాణెళిశ్వరం.. జై తెలంగాణ.. జై కేసీఆర్' అంటూ మాజీ మంత్రి హరీశ్ రావు ట్వీట్ చేశారు.

# జాతీయ రహదారి 163 లో భారీ గుంత



**-గూడెప్పాడు మార్కెట్ క్రాస్ వద్ద తక్షణమే మరమ్మతులు చేయాలని ప్రజల డిమాండ్**

**ఆత్మకూర్ ఏప్రిల్ 22, (తెలంగాణ పత్రిక):**

ఆత్మకూరు మండల పరిధిలోని జాతీయ రహదారి 163 పై గూడెప్పాడు మార్కెట్ క్రాస్ వద్ద భారీ గుంత ఏర్పడి వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. ఈ గుంత కారణంగా ప్రతిరోజూ రాకపోకలు సాగించే వాహనాలు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా రాత్రి సమయంలో ఈ గుంత స్పష్టంగా కనిపించకపోవడంతో ప్రమాదాల ముప్పు మరింత పెరిగిందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ రహదారిపై భారీ వాహనాలు, ప్రయాణికుల వాహనాలు ఎక్కువగా రాకపోకలు సాగిస్తుండటంతో గుంత మరింత పెద్దదిగా మారి ప్రమాదకరంగా మారింది. ఇటీవల పలువురు ద్విచక్ర వాహనదారులు ఈ గుంతలో పడిపోయి గాయపడినట్లు స్థానికులు తెలిపారు. మార్కెట్ ప్రాంతం కావడంతో ప్రజలు, వ్యాపారులు కూడా ఈ రహదారిని అధికంగా ఉపయోగిస్తున్నారు.



ఈ నేపథ్యంలో సంబంధిత రహదారి శాఖ అధికారులు వెంటనే స్పందించి గుడెప్పాడు మార్కెట్ క్రాస్ వద్ద ఉన్న గుంతను పూడ్చి రహదారిని మరమ్మతు చేయాలని స్థానిక ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు. ప్రమాదాలు జరుగకముందే అధికారులు చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

# హిందూ సంఘటితమే అఖండ భారతానికి శ్రీరామరక్ష









**-ఇల్లంతకుంటలో ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల హిందూ సమ్మేళనం ఘనం**

**ఇల్లంతకుంట, ఏప్రిల్ 22 తెలంగాణ పత్రిక**

హిందూ ధర్మ రక్షణకు నడుం బిగించాలని, గడప లోపల కులం-గడప దాటితే హిందువులం అనే భావనతో హిందువులందరూ ఏకం కావాలని వక్తలు పిలుపునిచ్చారు. ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఇల్లంతకుంట ఉపమండల కేంద్రంలో ఇల్లంతకుంట ఉప మండల హిందూ సమ్మేళన నిర్వహణ సమితి ఆధ్వర్యంలో హిందూ సమ్మేళన కార్యక్రమం ఘనంగా జరిగింది. నిర్వహణ సమితి అధ్యక్షులు తుముకుంట మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి పరంధామ ఆశ్రమం శ్రీ శ్రీ శ్రీ పరబ్రహ్మ నందగిరి స్వామీజీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెలంగాణ ప్రాంత మాతృ శక్తి సంయోజకి సిద్ధి శ్రీవాణి మహిళా వక్తగా, ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత సరస్వతీ విద్యాపీఠం సంఘటన మంత్రి పతకమూరి శ్రీనివాసరావు ప్రధాన వక్తగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరబ్రహ్మ నందగిరి స్వామీజీ మాట్లాడుతూ హిందుత్వము మానవాళి హితం కోరే ధర్మమని, హిందువు మతతత్వవాది కాదని స్పష్టం చేశారు. మతం వేరు, ధర్మం వేరు అని పేర్కొంటూ, హిందువుగా హిందూ ధర్మాన్ని, సంస్కృతిని తెలుసుకుని ఆచరించాలని సూచించారు. సిద్ధి శ్రీవాణి మాట్లాడుతూ కుటుంబం నుండి పరివర్తనకు మహిళలు పాటుపడాలని, దేవాలయాలను శక్తివంతం చేయాలని కోరారు. హిందువులు కులాల వారీగా విభజించబడడం హేయమని, సమైక్యంగా కలిసి జీవించాలని అన్నారు. పతకమూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశంలో హిందూ సంఘటన కొరకే ఆర్ఎస్ఎస్ స్థాపన జరిగిందని తెలిపారు. హిందువులు స్వాభిమానం, దేశభక్తి, సేవాభావం పెంపొందించుకోవాలని, పంచపరివర్తనతో కుటుంబంలో మార్పులు తీసుకురావాలని పిలుపునిచ్చారు. కుటుంబ జీవన విలువలు, సామాజిక సమరసత, స్వదేశీ, పర్యావరణ పరిరక్షణ, పౌర విధులు అందరూ పాటించాలని కోరారు. విద్యార్థుల సాంస్కృతిక నృత్యాలు, సామూహిక భజనలతో సమ్మేళనం కోలాహలంగా సాగింది. కరీంనగర్ జిల్లా సహ శారీరక్ ప్రముక్ ఎలిగేటి వంశీ, జిల్లా పర్యావరణ ప్రముక్ బత్తిని ఆంజనేయులు, కమిటీ ప్రధాన కార్యదర్శి ఈదుల రవీందర్ రెడ్డి, కోశాధికారి నార్ల రామ్ కిషన్, ఇల్లంతకుంట సర్పంచ్ మామిడి రాజు, జంగంరెడ్డి పల్లె సర్పంచ్ పండుగ సునీత-తిరుపతి, అనంతారం సర్పంచ్ వోల్లాల రజిత-వెంకటేశం, నిర్వహణ సమితి సభ్యులు కాసుపాక కిషన్, ఎగుర్ల శ్రీనివాస్, నాగ సముద్రాల బాలకృష్ణ, అక్కెం నాగరాజు, డాక్టర్ జగన్ మోహన్ రావు, మూగు నాగరాజు శర్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఉద్యోగుల చేపట్టిన సమ్మె వల్ల జిల్లా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉండరాదు

**-సమ్మెతో జిలాల్లో సమస్యలు తలెత్తకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు**
**-ఎమర్జెన్సీ అవసరాల కోసం కంట్రోల్ నంబర్ 9391942254 ఏర్పాటు**
**-జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్**

**మెదక్ జిల్లాప్రతినిధి (తెలంగాణ పత్రిక) 22 ఏప్రిల్**

ఆర్టీసీ సమ్మె దృశ్య ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ అన్ని శాఖల అధికారుల సమన్వయంతో పని చేస్తాం అన్నారు.ప్రైవేట్ వాహనదారులు ఎక్కువ ఛార్జ్ చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఎమర్జెన్సీ అవసరాల కోసం కంట్రోల్ నంబర్ 9391942254 ఏర్పాటు చేశాం అని ,ఆర్టీసీ ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారానికి చేపట్టిన సమ్మె వల్ల జిల్లాలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ తెలిపారు. సమ్మె తో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలోని మెదక్, నర్సాపూర్ బస్ డిపోల నుంచి బస్సులు నడిపేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. మెదక్ నుంచి 100, నర్సాపూర్ నుంచి 34 బస్సులు నడుపుతున్నట్లు పేర్కొన్నారు. రెండు బస్ డిపోల పరిధిలో కొత్తగ కండక్టర్ లను నియమిస్తున్నం అని, అదే విధంగా గతంలో ఆర్టీసీ డ్రైవర్ ల కోసం దరఖాస్తులు చేసుకున్న వారిని పరిశీలించి తీసుకుని వారి సేవలు వినియోగించుకుంటున్నం అన్నారు. పోలీస్ , రెవెన్యూ, రవాణా అన్ని శాఖల అధికారుల సమన్వయంతో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రైవేట్ స్కూల్స్, కంపెనీ ల వారిని సహకరించాలని కోరడం జరిగిందని వారి సహకారంతో ప్రజల అవసరాల మేరకు వారికి బస్ సౌకర్యం కల్పిస్తామన్నారు. ఎమర్జెన్సీ అవసరాల కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని అవసరం ఉన్నవారు 9391942254 నంబర్ లో సంప్రదించాలని కోరారు. ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకొని ఎవరైనా ప్రైవేట్ వాహనదారులు అధిక ఛార్జీ లు వసూలు చేస్తే చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పి సీఈఓ ఎల్లయ్య,డి పి ఆర్ ఓ రామచంద్ర రాజు తదితరులు పాల్గొన్నారు.




# భిక్కనూర్ మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్ నిర్లక్ష్యం-ప్రజల్లో ఆగ్రహం

**భిక్కనూరు ఏప్రిల్ 22 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)**

మండల కేంద్రంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ ప్రస్తుతం నిర్లక్ష్యానికి గురవుతోంది. లక్షల రూపాయలు ఖర్చుచేసి అట్టహాసంగా ప్రారంభించిన ఈలైటింగ్ వ్యవస్థ ఇప్పుడు సరైన నిర్వహణ లేక వెలవెలబోతున్న పరిస్థితి నెలకొంది. ప్రారంభ సమయంలో అధికారులు, ప్రజాప్రతినిధులు భారీ ప్రచారం చేస్తూ ఈప్రాజెక్ట్‌ను అభివృద్ధి చిహ్నంగా చూపించినప్పటికీ, ప్రస్తుతం దానిపై ఎవరూ దృష్టి సారించకపోవడం విమర్శలకు దారితీస్తోంది. నిర్వహణ లోపంతో చాలా లైట్లు పనిచేయకపోవడం, కొన్ని పూర్తిగా దెబ్బతినడం వల్ల ప్రజలకు అసౌకర్యం కలుగుతోంది. స్థానిక ప్రజలు ఈపరిస్థితిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసిన సదుపాయం ఇలావృథా కావడం బాధాకరమని,వెంటనే పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేస్తున్నారు. సెంట్రల్ లైటింగ్ పునరుద్ధరణకు అధికారులు చర్యలు తీసుకుంటారా? లేక ఇదే పరిస్థితి కొనసాగుతుందా? అన్నది వేచి చూడాల్సిన అంశంగా మారింది, ప్రజల అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకుని సంబంధిత శాఖలు తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



## మిర్యాలగూడ డీఎస్పీగా నియమితులైన ఆనంద్ రెడ్డి

**మిర్యాలగూడ ప్రతినిధి//ఏప్రిల్ 21:(తెలంగాణ పత్రిక):-**



నల్గొండ జిల్లా మిర్యాలగూడ డీఎస్పీగా తుమ్మ ఆనంద్ రెడ్డి నియమితులయ్యారు. వికారాబాద్ ఇంటలిజెన్స్ విభాగంలో డీఎస్పీగా పనిచేస్తున్న ఆయనను మిర్యాలగూడ డీఎస్పీగా నియమిస్తూ డీఐజీ బి. శ్రీధర్ రెడ్డి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఇక్కడ విధులు నిర్వహిస్తున్న రాజశేఖర్ రాజును సీఐడీ విభాగానికి డీఎస్పీగా బదిలీ చేశారు. కాగా ఆనంద రెడ్డి గతంలో దేవరకొండ డీఎస్పీగా, హాలియా, మిర్యాలగూడ సర్కిల్ సీఐగా, హాలియా ఎస్సైగా పనిచేసిన ఆనంద్ రెడ్డి నిబద్ధత కలిగిన అధికారిగా మంచి గుర్తింపు పొందారు.

## సఫాయి కార్మికుడి కుటుంబానికి సర్పంచ్ ఆర్థిక సాయం



**ఇల్లంతకుంట, ఏప్రిల్ 22 తెలంగాణ పత్రిక**

ఇల్లంతకుంట గ్రామ మాజీ సఫాయి కార్మికుడు సొల్లు నర్సయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, మంగళవారం బాధిత కుటుంబాన్ని సర్పంచ్ మామిడి రాజు పరామర్శించి 15 వేల నగదు తో పాటు, 50 కిలోల బియ్యాన్ని సర్పంచ్ అందజేశారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ "గ్రామ పంచాయతీలో పనిచేసిన ప్రతి కార్మికుడు గ్రామ అభివృద్ధిలో భాగస్వామి. వారి కుటుంబాలకు అవసరమైన సమయంలో గ్రామ పంచాయతీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మూగు నాగరాజ్ శర్మ, వార్డు సభ్యులు మామిడి సుశీల, మామిడి శ్రీనివాస్, రాకం సుమన్, అంతటి శ్రీకాంత్ గౌడ్, కునబోయిన రఘు, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, కారోబార్ నర్సయ్య, సిబ్బంది రాము, బాబు తదితరులు పాల్గొన్నారు.

## వెల్జీపూరంలో పోషణ పక్వాడా: చిన్నారులకు ఘనంగా అన్నప్రాసన కార్యక్రమం




**ఇల్లంతకుంట, ఏప్రిల్ 22 తెలంగాణ పత్రిక**

పోషణ్ అభియాన్‌లో భాగంగా వెల్జీపూరం అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం నిర్వహించిన పోషణ పక్వాడా కార్యక్రమం విజయవంతమైంది. ఐసీడీఎస్ సీడీపీఓ ఉమారాణి ఆదేశాల మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ వీణ పాల్గొని పోషకాహారం ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారం ప్రాముఖ్యత, తల్లిపాల అవసరం, పూర్వ ప్రాథమిక విద్యా నైపుణ్యాలపై ఆమె వివరించారు. ప్రత్యేకంగా ఆరు నెలలు నిండిన చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాయిని నవీన్ కుమార్, వార్డు సభ్యుడు బొజ్జ శ్రీనివాస్, అంగన్‌వాడీ టీచర్లు లక్ష్మి, మంజులతో పాటు పలువురు గర్భిణులు, బాలింతలు, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

## లక్ష్మీపూర్‌లో శ్రీ రేణుక మాత జమదగ్ని కళ్యాణ మహోత్సవం ఘనంగా

**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 22, తెలంగాణ పత్రిక**



తంగళ్లపల్లి మండలం లక్ష్మిపూర్ గ్రామంలో నిర్వహించిన శ్రీ రేణుక మాత జమదగ్ని కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి రాజన్న సిరిసిల్ల జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోట ఆగన్న హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, మండల అధ్యక్షులు గజాబింకార్ రాజన్న, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బండి దేవదాస్, మీరాల భాస్కర్ యాదవ్, జక్కుల నాగరాజు యాదవ్, జవహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. భక్తుల సమక్షంలో జరిగిన ఈ మహోత్సవం ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా జరిగింది.

# కాళేశ్వరం కేసులో న్యాయం గెలిచింది

**-పీసీ ఘోష్ కమిషన్‌పై హైకోర్టు తీర్పుకు హర్షం..**
**-మాజీ డిప్యూటీ స్పీకర్, మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు యం. పద్మ దేవేందర్ రెడ్డి..**

**వెల్దుర్తిమండల ప్రతినిధి, ఏప్రిల్ 22 (తెలంగాణ పత్రిక):**



కాళేశ్వరం ప్రాజెక్టుపై పీసీ ఘోష్ కమిషన్ నివేదికకు సంబంధించి తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తాజా తీర్పును మాజీ డిప్యూటీ స్పీకర్, మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు యం.పద్మ దేవేందర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. కమిషన్ నివేదిక ఆధారంగా ఎలాంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ఆదేశించడం న్యాయం గెలిచినట్లేనని పేర్కొన్నారు. కమిషన్ విచారణలో ప్రాథమిక న్యాయ నిబంధనలు పాటించలేదని కోర్టు స్పష్టం చేయడం ద్వారా ఆ నివేదికకు చట్టపరమైన బలం లేదని తేలిందన్నారు. ముఖ్యంగా సెక్షన్ 8 కింద సంబంధిత వ్యక్తులకు ముందస్తు నోటీసులు ఇవ్వకుండా ఆరోపణలు చేయడం సరికాదని కోర్టు వ్యాఖ్యానించడం అత్యంత కీలక పరిణామమని తెలిపారు.బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ , మాజీ మంత్రి హరీష్ రావు పై రాజకీయ ఒత్తిడి తీసుకురావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కమిషన్‌లను అడ్డంపెట్టుకుని వేధింపులకు పాల్పడిందని విమర్శించారు. అయితే న్యాయస్థానాలపై నమ్మకంతో పోరాడగా చివరకు నిజం గెలిచిందని అన్నారు. తెలంగాణ జీవధారగా భావించే కాళేశ్వరం ప్రాజెక్టుపై బీఆర్ఎస్ పార్టీ, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మరియు మాజీ మంత్రి హరీష్ రావు ప్రతిష్టను దెబ్బతీయాలనే ఉద్దేశంతో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కక్షపూరితంగా వ్యవహరించాయని ఆరోపించారు. ప్రాజెక్టు మరమ్మతులను సకాలంలో చేపట్టకుండా దాదాపు రెండున్నరేళ్లు ఆలస్యం చేశారని, గత్యంతరం లేక ఇప్పుడు పనులు ప్రారంభిస్తున్నారని విమర్శించారు.కాళేశ్వరం అంశంలో కేసీఆర్ పై చేసిన ఆరోపణలు నిరాధారమని ఈ తీర్పుతో స్పష్టమైందని, కాంగ్రెస్ మరియు బీజేపీ పార్టీలకు ఈ తీర్పుతో కనువిప్పు కలగాలని సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ వేధింపులను పక్కన పెట్టి పాలనపై దృష్టి సారించి, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్నారు. న్యాయం ఎప్పటికైనా గెలుస్తుందనే విశ్వాసానికి ఈ హైకోర్టు తీర్పు నిదర్శనమని తెలిపారు.

## కాళేశ్వరంపై రేవంత్ సర్కార్ కుట్రలను తిప్పికొట్టిన హైకోర్టు

**-తాటి కృష్ణ**

**మంగపేట,ఏప్రిల్,22(తెలంగాణ పత్రిక)**



కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను నిలిపివేస్తూ తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి గట్టి చెంపపెట్టు అని ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు తాటి కృష్ణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక అంతా ట్రాష్ అని, దానిని చెత్తబుట్టలో వేయాల్సిందేనని విమర్శించారు. కమిషన్ పేరుతో కాళేశ్వరం ప్రాజెక్టు లక్ష్యాన్ని దెబ్బతీయాలని రేవంత్ ప్రభుత్వం పన్నిన కుట్రలను హైకోర్టు తిప్పికొట్టిందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ జాతిపిత కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావులపై కుట్రపూరితంగా కాంగ్రెస్ పార్టీ ఎన్ని కుట్రలు చేసినా, నైతికంగా బిఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై తప్పుడు ప్రచారం చేస్తూ, తెలంగాణ వరప్రదాయినిగా ఉన్న ఈ ప్రాజెక్టును పక్కన పెట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తోందని ఆయన మండిపడ్డారు. రైతులకు సాగునీరు అందకుండా చేసి ఎండబెడుతున్నారని, రైతుల ఆత్మఘోష కాంగ్రెస్ పార్టీకి తగులుతుందని హెచ్చరించారు. ఇప్పటికైనా కేసీఆర్, బిఆర్ఎస్ పార్టీపై చౌకబారు విమర్శలు మానుకోవాలని హితవు పలికారు. అధికారంలోకి రాకముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ప్రజలకు వెంటనే అమలు చేయాలని తాటి కృష్ణ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## కల్వల ప్రాజెక్ట్,తనుగుల చెక్ డ్యాంలను పునరుద్ధరించండి...వొడితల ప్రణవ్..

**- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసిన ప్రణవ్..**
**- త్వరలో పనులు చేపడతామని హామీ..**

**హైద్రాబాద్ /వీణవంక ప్రతినిధి, ఏప్రిల్ 22(తెలంగాణ పత్రిక ).**



వీణవంక,జమ్మికుంట మండలాల్లోని రైతుల సాగు నీరు అందించే కల్వల ప్రాజెక్ట్ పనులను త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డినీ సచివాలయంలోని వారి ఛాంబర్ లో కలిసి విన్నవించారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్..ఈ మేరకు ఆయనకు వినతి పత్రాన్ని అందజేశారు.అలాగే గుంపుల-శంభునిపల్లి గ్రామాల పరిధిలోని తనుగుల చెక్ డ్యాంను కూడా త్వరితగతిన పునరుద్ధరణ చేయాలని కోరారు.రైతులకు సాగు నీటి విషయంలో ఇబ్బందులు కలగకుండా చాలా ఉపయోగపడతాయని తెలిపారు.సానుకూలంగా స్పందించిన మంత్రి త్వరలో పనులు మొదలు పెడతామని తెలిపారు.

# దాతల సహకారం మరువలేనిది

**-జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ మానవత్వం**

**మంగపేట,ఏప్రిల్,22(తెలంగాణ పత్రిక)**


అత్యంత నిరుపేద కుటుంబానికి చెందిన బందెల లక్ష్మి (కమలాపురం) ఇటీవల అనారోగ్యంతో మరణించగా, ఆ కుటుంబ పరిస్థితిని చూసి జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు చలించిపోయారు. గతంలోనే కుమారుడు రోడ్డు ప్రమాదంలో మరణించగా, కోడలు కూలీ పనులు చేస్తూ పిల్లలను మరియు అత్తను పోషిస్తోంది. కనీసం ఉండటానికి సరైన ఇల్లు కూడా లేని ఈ కుటుంబం, లక్ష్మి అంత్యక్రియలు మరియు కర్మకాండలు నిర్వహించడానికి కూడా డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్న విషయం సోషల్ మీడియా ద్వారా వెలుగులోకి వచ్చింది. ఈ విషయాన్ని తెలుసుకున్న జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ బాధ్యులు వాట్సాప్ గ్రూపుల ద్వారా దాతలను కోరగా, విశేష స్పందన లభించింది. దాతల నుంచి సేకరించిన రూ. 22,500 నగదును బుధవారం కర్మల సందర్భంగా బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్ మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడమే ట్రస్ట్ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఎవరైనా కష్టాల్లో ఉన్నట్టు తమ దృష్టికి వస్తే దాతల సహకారంతో తప్పకుండా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. సహాయం చేసిన ప్రతి దాతకు పేరుపేరునా



కృతజ్ఞతలు తెలుపుతూ, ఆపదలో ఉన్న వారికి చేసే చిన్న సహాయం వారి జీవితాల్లో పెద్ద మార్పును తెస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు సోమేపల్లి భార్గవ్ చౌదరి మరియు ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

# జంగంపల్లి గ్రామ పంచాయతీలో సామాన్యుల ఆస్తులు భద్రమేనా?





**-కార్యదర్శి బాబు 'చెక్' డ్రా వ్యవహారంపై వెల్లువెత్తుతున్న అనుమానాలు!**

**భిక్కనూరు ఏప్రిల్ 22 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)**

కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండలం జంగంపల్లి గ్రామ పంచాయతీ ఇప్పుడు ఆరోపణలకు నిలయంగా మారింది. సర్పంచ్ పదవీకాలం ముగిసి,పాలక వర్గాలు లేని సమయాన్ని ఆసరాగా చేసుకుని పంచాయతీ కార్యదర్శి "బాబు" తన ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా ఆస్తిమార్పిడి వ్యవహారాల్లో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగినట్లు విశ్వసనీయ సమాచారం అందుతోంది.

**ఆస్తుల మార్పిడిలో అక్రమాల పర్వం?**

గ్రామ పరిధిలోని భూములు, ఇల్లుఆస్తి మార్పిడి వ్యవహారాల్లో నిబంధనలకు పాతర వేస్తూ, భారీ మొత్తంలో చేతులు మారినట్లు ఆరోపణలు వస్తున్నాయి. సర్పంచ్ లేని కాలాన్ని ఆసరాగా చేసుకుని ఆస్తి మార్పిడి వ్యవహారాలు చాలా చేశారని సమాచారం.ఆస్తి మార్పిడి నియమ నిబంధనలు తుంగలో తొక్కి ఆస్తి మార్పిడికి కావలసిన పత్రాలు అన్ని ఉన్న లేకపోయినా ఇష్టరీతిన వ్యవహారాన్ని నడిచిందని తెలుస్తోంది.

**ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో**

పంచాయతీ కార్యదర్శి అన్నీ తానై వ్యవహరిస్తూ ప్రజల ఆస్తులతో ఆడుకుంటున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అసలు జంగంపల్లి పరిధిలో సామాన్యుల ఆస్తులు భద్రంగా ఉన్నాయా? లేక రికార్డులు తారుమారయ్యాయా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

**నిధుల దుర్వినియోగం.. సొంతానికే చెక్కులు**

కేవలం ఆస్తి మార్పిడిలోనే కాకుండా, పంచాయతీ నిధుల వినియోగంలోనూ కార్యదర్శి తీరు వివాదాస్పదంగా మారింది. గ్రామ పంచాయతీలో జరిగిన పలు పనులకు సంబంధించి నిబంధనల ప్రకారం కాంట్రాక్టర్లకు లేదా సంబంధిత వ్యక్తులకు చెక్కులు ఇవ్వాలి. కానీ సదరు కార్యదర్శి స్వయంగా తనపేరు మీదనే చెక్కులు డ్రా చేసుకున్నట్లు సమాచారం. ఇది ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధమని తెలిసినా కూడా తనని ఎవరు అడుగుతారని అహంకారంతో ఇష్టరీతిన వ్యవహరించారని తెలుస్తోంది, దీనిపై సమగ్ర విచారణ జరపాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

**సస్పెన్షనా? సెలవా? అధికారుల మౌనం వెనుక మర్మమేంటి?**

గతంలో వచ్చిన కొన్ని ఆరోపణల నేపథ్యంలో ఈయన దాదాపు మూడు నెలల పాటు విధులకు దూరంగా ఉన్నారు. అయితే, ఆయన సస్పెన్షన్‌కు గురయ్యారా లేక సెలవుపై వెళ్లారా అన్న విషయంపై మండలాధికారులు స్పష్టత ఇవ్వడం లేదు. ఈ విషయంలో మండల స్థాయి ఉన్నతాధికారిని వివరణ కోరగా, వారు స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఒక క్రింది స్థాయి ఉద్యోగి గురించి ఉన్నతాధికారులకు స్పష్టమైన సమాచారం లేకపోవడం అత్యంత దురదృష్టకరం

**మళ్లీ పీఠంపైకి.. ఎలా?**

అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నప్పటికీ, ఉన్నతాధికారులతో మంతనాలు జరిపి తిరిగి అదే స్థానంలో బాధ్యతలు చేపట్టడం చర్చనీయాంశంగా మారింది. విధులకు దూరంగా ఉన్న కాలంలో ఏం జరిగింది? ఏ ప్రాతిపదికన మళ్లీ విధుల్లోకి తీసుకున్నారు? అన్న ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. జంగంపల్లి పంచాయతీలో జరిగిన ఆస్తి మార్పిడిలు, నిధుల డ్రాపై ఉన్నతాధికారులు ప్రత్యేక బృందంతో విచారణ జరిపించాలని గ్రామస్తులు కోరుతున్నారు. అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటేనే ప్రభుత్వ రికార్డులకు, ప్రజల ఆస్తులకు రక్షణ ఉంటుందని వారు పేర్కొంటున్నారు.

# ఇందుగుల పిఎసిఎస్ కొనుగోలు కేంద్రంలో రైతులను నిలువు దోపిడీ


**-క్వింటాకు 4 నుంచి 6 కిలోల అక్రమ కోత**
**-నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్న తిప్పర్తి పీఏసీఎస్ అధికారులు**
**-రైతులు ఎన్ని మార్లు చెప్పిన పట్టించుకోని అధికారులు**
**-విలేకరుల ఎదుట ఆవేదన వ్యక్తం చేసిన రైతులు**

**మాడుగులపల్లి//నల్గొండ//ఏప్రిల్ 22:(తెలంగాణ పత్రిక):-**

మాడుగులపల్లి మండలం ఇందుగుల గ్రామంలో తిప్పర్తి పీఏసీఎస్ (PACS) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు తీవ్ర దోపిడీకి గురవుతున్నారు. ఆ సెంటర్లో దాన్యం పొయ్యాలి అంటేనే ఎంతో భయపడుతున్నారు. ఇక్కడ పిఎసిఎస్ కేంద్రం ప్రారంభమైన నాటి నుంచి సంబంధిత అధికారుల పర్యవేక్షణ కరువవడంతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ రైతులను నిలువునా ముంచుతున్నారు. కొనుగోలు కేంద్రంలో ధాన్యం విక్రయించేందుకు వచ్చిన రైతుల వద్ద ఒక్కో క్వింటాకు ఏకంగా 4 నుంచి 6 కిలోల వరకు అక్రమంగా కోత విధిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోజుల తరబడి కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నా పీఏసీఎస్



అధికారులు, సిబ్బంది ఎవరూ అటువైపు కన్నెత్తి చూడటం లేదని పత్రికా విలేకరుల ఎదుట రైతులు తమ గోడును వెళ్లబోసుకున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోనే కొనుగోలు కేంద్రంలో ఈ తరహా అక్రమాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర దక్కకపోగా, ఇలా తూకాల్లో బహిరంగంగా మోసాలకు పాల్పడితే తాము అప్పుల పాలై రోడ్డున పడాల్సిందేనని రైతులు కన్నీటి పర్యంతమయ్యారు. సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి ఇందుగుల కొనుగోలు కేంద్రంలో జరుగుతున్న అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలని వారు




డిమాండ్ చేస్తున్నారు. విధులకు గైర్హా జరవుతున్న పీఏసీఎస్ సిబ్బందిపై, తూకాల్లో కోత విధించే వారిపై కఠిన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని రైతాంగం కోరుతోంది.

# అంగన్వాడీలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా

**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 22, తెలంగాణ పత్రిక**

మంగళపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు ఆనందోత్సాహాలతో పాల్గొని కార్యక్రమాన్ని సందడిగా మార్చారు. ఈ కార్యక్రమానికి పిల్లల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై చిన్నారులను ప్రోత్సహించారు. అంగన్వాడీ సూపర్వైజర్ కనకమ్మ, ఖమ్మం మేడం, హెచ్ఎం ప్రశాంత్ సార్, సునీత టీచర్, లావణ్య టీచర్, అంగన్వాడీ టీచర్ శారద, హెల్పర్ అమ్మలు కార్యక్రమంలో పాల్గొన్నారు.పిల్లలు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన అతిథులు చిన్నారుల భవిష్యత్తుకు అంగన్వాడీ విద్య బలమైన పునాది వేస్తుందని తెలిపారు.అంగన్వాడీ సిబ్బంది సమన్వయంతో నిర్వహించిన ఈ



గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# పారదర్శకంగా అక్రిడిటేషన్ కార్డుల పంపిణీ చేయాలి





-నిజాన్ని వెలికి తీయాలి అబద్ధాన్ని స్వాగతించవద్దు
-ప్రతి దరఖాస్తును కమిటీ సభ్యులు క్షుణ్ణంగా పరిశీలించాలి
-నిజమైన, అర్హత గల జర్నలిస్టులకు కార్డులు అందాలి
-డెస్క్ జర్నలిస్టుల సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తా
-మెదక్ జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ సమావేశంలో జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ చైర్పర్సన్ ,కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 22 ఏప్రిల్

నిజమైన ,అర్హత గల జర్నలిస్టుల కే అక్రిడేషన్ కార్డు అందాలని జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్ పర్సన్, కలెక్టర్ ప్రతిమా సింగ్ జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ సభ్యులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్ పర్సన్, జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధ్యక్షతన జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ సభ్యులు, డిపిఆర్ఓ, అధికారులతో సమావేశం నిర్వహించారు. ముందుగా నూతనంగా నియామకమైన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. దరఖాస్తులు ఎన్ని వచ్చాయో అని డిపిఆర్ఓ ను అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తు విధానం, అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ చైర్ పర్సన్, కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ..జిల్లాలో పనిచేస్తున్న మీడియా ప్రతినిధులకు అక్రిడియేషన్ కార్డుల జారీ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, నిష్పక్షపాతంగా అక్రిడిటేషన్ కార్డులు పంపిణీ జరగాలన్నారు. ప్రజాస్వామ్యంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని, ప్రభుత్వ కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయడంలో మీడియా ఒక ప్రధాన వేదికగా ఉంటుందనీ పేర్కొన్నారు. అందువల్ల మీడియా ప్రతినిధుల గుర్తింపు ప్రక్రియలో ఎలాంటి వివక్ష లేకుండా, నిబంధనలకు అనుగుణంగా పూర్తి పారదర్శకతతో వ్యవహరించాల్సిన అవసరం ఉందినీ , అక్రిడిటేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారుల ద్వారా సమగ్రంగా పరిశీలించి, అర్హత ప్రమాణాలు పూర్తిచేసిన అభ్యర్థులకు మాత్రమే కార్డులు జారీ చేయాలన్నారు ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం ఖచ్చితంగా పరిశీలించడంతో పాటు, అవసరమైన పత్రాలు సక్రమంగా ఉన్నాయో లేదో తనిఖీ చేయాలనీ కమిటీ సభ్యులకు సూచించారు. ఎటువంటి అనర్హులుకు కార్డులు జారీ కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైతే అభ్యంతరాల స్వీకరణకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసి, వచ్చిన ఫిర్యాదులను సమగ్రంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. మీడియా ప్రతినిధులు సమర్పించే దరఖాస్తుల్లో వృత్తి సంబంధిత ప్రమాణాలు, అనుభవం, సంస్థ గుర్తింపు వంటి అంశాలను ప్రధానంగా పరిగణలోకి తీసుకోవాలనీ తేల్చి చెప్పారు. నకిలీ ధృవపత్రాలు సమర్పించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటమన్నారు. అక్రిడిటేషన్ కార్డులు పొందిన మీడియా ప్రతినిధులు తమ వృత్తి నైతిక విలువలను పాటిస్తూ, సమాజానికి బాధ్యతాయుతంగా సేవలందించాలన్నారు. ప్రజలకు నిజమైన సమాచారం అందించడం, ప్రభుత్వ కార్యక్రమాలను సమర్థవంతంగా ప్రచారం చేయడం, సామాజిక సమస్యలను వెలుగులోకి తీసుకురావడం వంటి అంశాల్లో మీడియా తన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించాలనీ, జిల్లా స్థాయిలో అక్రిడిటేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని, నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలన్నారు. ప్రతి దశలో పారదర్శకతను పాటిస్తూ, ఎటువంటి వివాదాలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డి పి ఆర్ ఓ రామచంద్ర రాజు, డిప్యూటీ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ భూపాల్, కమిటీ సభ్యులు అశోక్, గోపాల్ గౌడ్, దేవరాజ్, శ్రీధర్, ఫరూక్ హుస్సేన్, శంకర్ దయాల్ చారి, సురేందర్ రెడ్డి, నాగరాజు, శ్రీనివాస చారి, ఏపీఆర్ఓ బాబురావు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తాలు,తరుగు సాకుతో రైతులను ఇబ్బంది పెడితే సహించేది లేదు







-పర్యావరణ పరిరక్షణకు ప్రజలంతా ఏకం కావాలి..
-హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి.
-వీణవంక చెరువు మరమ్మత్తులు చేపట్టాలని ఇరిగేషన్ డీ ఈ తో ఫోన్ లో మాట్లాడిన ఎమ్మెల్యే..
-విద్యుత్ లైన్ తొలగించాలని డీ ఈ ని ఫోన్లో మాట్లాడిన ఎమ్మెల్యే...

వీణవంక ప్రతినిధి, ఏప్రిల్ 22 ( తెలంగాణ పత్రిక).

హుజురాబాద్ నియోజకవర్గం లోని హుజురాబాద్, జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక మండలాలలో ప్రభుత్వ వర్ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై, టెంకాయ కొట్టి రిబ్బన్ కట్ చేసి, కాంటాలను అధికారులు, గ్రామ ప్రజా ప్రతినిధులు, మార్కెట్ డైరెక్టర్లు, వడ్ల కొనుగోలు కమిటీ సభ్యులతో కలిసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ... వడ్ల కొనుగోలులో రైతులను ఇబ్బంది పెట్టవద్దని, తాలు పేరుతో,తరుగు సాకుతో ఇబ్బందులు పెట్టవద్దని, వరి ధాన్యం లోడుకు జిపిఎస్ పెట్టి ఆలోచన ప్రభుత్వం చేస్తుందని, దీనివల్ల రైతులు చాలా ఇబ్బందులు పడతారని, ప్రభుత్వ మద్దతు ధర ఏ గ్రేడ్ వరి ధాన్యం ధర రూ 2389, బి గ్రేడ్ వరి ధాన్యం ధర రూ రూ 2369 లు పొందాలని, మార్కెట్లో వర్ధాన్యాన్ని వేగంగా కొనుగోలు జరపాలని, కొనుగోలు సభ్యులకు ఎమ్మెల్యే సూచించారు. గత నాలుగేళ్లుగా వీణవంక చెరువు లో నీరు వృధాగా వెళుతుండగా, రైతులు బుధవారం వీణవంక ఐకెపి కేంద్రం వద్ద ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా, హుజురాబాద్ డివిజన్ ఇరిగేషన్ డీఈకి ఫోన్ ద్వారా సమాచారం అందించి, వీణవంక చెరువులో రెండు తూముల మరమ్మత్తులు చేపట్టాలని అధికారులకు సూచించారు. అలాగే వీణవంక గ్రామంలోని రాయిశెట్టి శ్రీనివాస్ తన గృహం పై విద్యుత్ లైన్లు ప్రమాదకరంగా ఉన్నావని, ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, ఎమ్మెల్యే స్పందించి హుజురాబాద్ ట్రాన్స్కో డిఈ కి ఫోన్ ద్వారా సమాచారం అందించి, వెంటనే విద్యుత్ లైన్ ను తొలగించాలని అధికారులకు సూచించారు.పర్యావరణ పరిరక్షణ కై పార్టీలకు అతీతంగా ప్రజలందరూ ఒక్కటి అయి, హుజురాబాద్ కు తరలి వచ్చి,డంపు యార్డ్ కు వ్యతిరేకంగా సాగుతున్న ర్యాలీ లో నియోజకవర్గ ప్రజలు భారీ సంఖ్యలో లో హాజరు అయి,ర్యాలీ కి మద్దతుగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దాసారపు సరోజన- రాజేంద్రప్రసాద్,ఉప సర్పంచ్ తాళ్లపల్లిమహేందర్, మార్కెట్ డైరెక్టర్లు సునీల్, సతీష్,తహసిల్దార్ రాజమల్లు,ఎంపీడీవో శ్రీధర్, ఏవో గణేష్,ఏపీఎం సుధాకర్, సిసిలు ఆనంద్, తిరుపతి, ఘన శ్యామ్, తిరుపతి, మాజీ ఎంపీపీ రేణుక తిరుపతిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ లత శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కుమారస్వామి, మాజీ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సాహెబ్ హుస్సేన్, కొనుగోలు కమిటీ సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగ పోరాటాలకు రూపకల్పన చేయనున్న రైతు మహాసభలు

-నేటి నుండి ప్రారంభమయ్యే మహాసభలను జయప్రదం చేయలి.
-రైతు సంఘం జిల్లా కార్యదర్శి వీరేపల్లి

మిర్యాలగూడ ప్రతినిధి//ఏప్రిల్ 22:(తెలంగాణ పత్రిక):-



ఈనెల 23 నుండి 25వ తేదీ వరకు కొత్తగూడెం పట్టణంలో జరిగే రాష్ట్ర రైతు సంఘం మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ స్థానిక కార్యాలయంలో రైతు సంఘం జెండాను బుధవారం నాడు ఎగరవేశారు. ఈ సందర్భంగా జిల్లా రైతు సంఘం కార్యదర్శి వీరపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై మహాసభల్లో రూపకల్పన చేయనున్నట్లు ఆయన తెలిపారు. గత మహాసభ నుండి నేటి వరకు జరిగిన రైతాంగ పోరాటాలు వాటి ఫలితాలను రాబోయే కాలంలో జరిగే కార్యక్రమాలకు మహాసభ లో తీర్మానించనున్నట్లు తెలిపారు. రైతాంగ పోరాటాల వల్ల టిఆర్ఎస్ హయాంలోని పోడు భూముల సమస్యలపై 2005లో ఇచ్చిన అటవీ హక్కుల ప్రకారం హక్కు పత్రాలు కల్పించాలని కోరాడమని దాని ఫలితాలు నేడు కనిపిస్తున్నాయని అన్నారు. రాష్ట్రంలో ల్యాండ్ పూ లింగ్ యాక్ట్ కు వ్యతిరేకంగా పోరాటం చేశామని అసైన్డ్ భూములను ప్రభుత్వమే తీసుకుని కొంత భూమిని అసైన్మెంట్ దారుకు ఇచ్చి మిగిలిన భూమిని డెవలప్ చేసి తద్వారా ప్రభుత్వం లబ్ధి పొందాలని ప్రయత్నించగా దాన్ని రైతు సంఘం తీవ్రంగా వ్యతిరేకించి అట్టి భూములను ప్రభుత్వం వెనక్కి తీసుకునే వరకు పోరాటం సాగిందన్నారు. కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వకపోగా కనీసం కౌదారులుగానైనా గుర్తించటం లేదని దీనిని మహాసభలో చర్చిస్తామని తెలిపారు. రైతు భరోసా సక్రమంగా అమలయ్యేలాగా కౌలు రైతులకు సైతం వర్తించే విధంగా మహాసభ తీ ర్మాణం చేయనున్నట్లు తెలిపారు. జెండా ఆవిష్కరణలో సి ఐ టి యు నాయకులు మల్లేష్, గౌతమ్ రెడ్డి, పాండు, రైతు సంఘం నాయకులు రాగిరెడ్డి మంగారెడ్డి, రామిరెడ్డి గోవింద్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ)

-వేములవాడ డిపోలో ఉద్యోగావకాశాలు

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 22, తెలంగాణ పత్రిక



టీజీఎస్ఆర్టీసీ వేములవాడ డిపోలో డ్రైవర్ మరియు కండక్టర్ పోస్టులకు ఆసక్తి కలిగిన అభ్యర్థులు డిపోలో సంప్రదించగలరు.డ్రైవర్ అర్హతలు హెవీ డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి కనీసం 18 నెలల అనుభవం ఉండాలి ఒరిజినల్ లైసెన్స్, ఆధార్ కార్డు, 2 ఫోటోలు తీసుకురావాలి కండక్టర్ అర్హతలు పదో తరగతి (ఎస్ఎస్సీ) ఉత్తీర్ణత ఒరిజినల్ పదో తరగతి మెమో, ఆధార్ కార్డు, 2 ఫోటోలు తీసుకురావాలి:డ్రైవర్ -- రోజుకు 1000,కండక్టర్ -- రోజుకు 800.ఆసక్తి గల వారు వేములవాడ బస్ డిపోలో ప్రత్యక్షంగా సంప్రదించగలరు. సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు: 9959225926, 9440521412, 7396888639.

## సూర్యాపేటలో మార్కెట్ కమిటీ చైర్మన్ కోప్పుల వేణారెడ్డి జన్మదినోత్సవ సందర్భంగా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో సామాజిక సేవ కార్యక్రమం చేయడం జరిగింది



సూర్యాపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 22

ఈరోజు మా ప్రియతమ నాయకుడు సూర్యాపేట వ్యవసాయ కమిటీ చైర్మన్ శ్రీ కొప్పుల వేనా రెడ్డి అన్నగారికి పుట్టినరోజు సందర్భంగా పురస్కరించుకొని సూర్యాపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు బైరు నాగరాజు గౌడ్ గారి ఆధ్వర్యంలో సూర్యాపేట గవర్నమెంట్ జనరల్ హాస్పటల్ నందు పండ్లు బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది ఇందులో పాల్గొన్నవారు 48వ వార్డు ఇన్చార్జ్ గుండుగోని మహేష్ గౌడ్ 37వ వార్డు అధ్యక్షుడు నర్సింగ్ కిరణ్ గౌడ్ పట్టణ కాంగ్రెస్ నాయకులు నూకల మనోజ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు తదుపరి వారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. తమ నాయకుడు పుట్టినరోజు సందర్భంగా ఇటువంటి సామాజిక కార్యక్రమాల నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందని ప్రతి సంవత్సరం ఇలాగే సామాజిక సేవలను పాల్గొంటామని నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## హిమ్మత్ నగర్ అలరించిన అన్యువల్ డే సెలబ్రేషన్స్...

వీణవంక ప్రతినిధి, ఏప్రిల్ 22(తెలంగాణ పత్రిక ).



హిమ్మత్ నగర్ పాఠశాల నందు బుధవారం అనువల్ డే సెలబ్రేషన్స్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ జడల శ్రీకాంత్, ఉపసర్పంచ్ మ్యాక శ్రీనివాస్ వార్డు సభ్యులు మాజీ ప్రజాప్రతినిధులు తల్లిదండ్రులు మహిళలు విద్యార్థులు విద్యార్థులు అంగన్వాడి టీచర్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. బడిబాట కార్యక్రమాన్ని సర్పంచ్ ఆధ్వర్యంలో హిమ్మత్ నగర్ గ్రామంలో నిర్వహించడం జరిగింది . పాఠశాలలో జరిగిన అన్యువల్ డే కార్యక్రమం, బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ప్రధానోపాధ్యాయులు గోనె సత్యం కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమం నందు వార్డు సభ్యులు, పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు వేణు, రవళి, రజిత,అంగన్వాడీ టీచర్లు స్వరూప, లావణ్య,ఆయమ్మ రాధమ్మ, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక సభ్యుల ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జన్మదినోత్సవం సందర్భంగా మార్కెట్లో అన్నదానం నిర్వహించడం జరిగింది

సూర్యాపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 22



వ్యవసాయ మార్కెట్ కమిటీ,సూర్యాపేట చైర్మెన్ శ్రీ కొప్పుల వేణా రెడ్డి పుట్టినరోజు ను పురస్కరించుకొని, వ్యవసాయ మార్కెట్ కమిటీ సూర్యాపేట పాలక వర్గ సభ్యులు ఉప్పల సత్యనారాయణ గారు మరియు మాడుగుల నవీన్ కుమార్ గారి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రైతులకు మరియు కార్మికులకు మార్కెట్ కమిటీ ఆవరణలో ఉచితంగా భోజనం పంపిణీ చేసి, మజ్జిగ పంపిణీ చేసి వారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపడం జరిగింది. తమ నాయకుడు పుట్టినరోజు సందర్భంగా సామాజిక సభలో భాగంగా ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని తెలపడం జరిగింది.

## మండలంలో వడదెబ్బతో మునిగేల వెంకటేశ్వర్లు మృతి

తెలంగాణ పత్రిక ,పినపాక నియోజకవర్గం ప్రతినిధి ,ఏప్రిల్ 22.



వేసవి ఎండలు మండిపోతున్న నేపథ్యంలో వడదెబ్బ ప్రాణాలు బలితీసుకుంటున్న సంఘటన చోటుచేసుకుంది. పినపాక మండలం, పోతిరెడ్డిపల్లి గ్రామంలో మునిగల వెంకటేశ్వర్లు ప్రతిరోజు లాగే ఉదయం గేదెలను తీసుకొని గ్రామ సమీపంలోని గడ్డి మైదానానికి మేతకు తీసుకెళ్లడం జరిగింది. మధ్యాహ్నం సమయంలో ఎండ తీవ్రత పెరగడంతో అస్వస్థతకు గురైన తను తల తిరుగుతూ బలహీనతతో నీరసపడ్డాడు. గేదెలు మేపుకొని ఇంటికి వచ్చిన మునిగేలా వెంకటేశ్వర్లు వడదెబ్బతో మృతి చెందాడు.కుటుంబ సభ్యులు గమనించి సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు.ఈ లోగా మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.ఈ ఘటన గ్రామంలో విషాదాన్ని నింపింది. మృతుడి కుటుంబ సభ్యుల ఆవేదన హృదయ విదారకంగా మారింది.వడదెబ్బ కారణంగా మృతి చెందాడ ఇతర కారణాలు ఉన్నాయా అన్నది తెలియాల్సి ఉంది. ఈ ఘటనతో స్థానిక ప్రభుత్వ వైద్యాధికారులు ఎండలో ఎక్కువసేపు పనిచేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,తగినంత నీరు, మజ్జిగ వంటి ద్రవాలు తీసుకోవాలని,తలపై గుడ్డ లేదా టోపీ ధరించాలని మండల ప్రజలకు సూచించారు.

## వసతి గృహాలు గురుకులాల్లో మౌలిక వసతులు మెరుగుపరచాలి

– కలెక్టర్ ఆశిష్ సంగవాన్



కామారెడ్డి , ఏప్రిల్ 22,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఎస్సీ, ఎస్టీ ,బీసీ ,మైనారిటీ సంక్షేమ శాఖలు చేపట్టిన కార్యక్రమాలపై కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ శ్రీ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ సంక్షేమ వారోత్సవాల్లో భాగంగా వారం రోజుల కార్యాచరణ రూపొందించామని తెలిపారు. మొదటి రోజు: జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలు, సంక్షేమ పాఠశాలలు, కళాశాలలు, కేజీబీవీలను మండల స్థాయి, డివిజన్ స్థాయి, జిల్లా స్థాయి అధికారులు విస్తృతంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందుతున్న వసతులు, భోజనం, మౌలిక సదుపాయాలను పరిశీలించారు. రెండవ రోజు:వసతి గృహాల విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం, క్విజ్, ఆటల పోటీలు వంటి వివిధ రకములైన పోటీలు నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. జిల్లా వ్యాప్తంగా ఈ కార్యక్రమంలో 5,009 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారని కలెక్టర్ వెల్లడించారు. మూడవ రోజు: వసతి గృహాలను ఇంజనీరింగ్ అధికారులు తనిఖీ చేసి, కావలసిన మైనర్ మరమ్మతులకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేశారు. భవనాల లీకేజీలు, మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం, విద్యుత్ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. సంక్షేమ వారంలో జరగబోయే మిగతా కార్యక్రమాలను నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం పూర్తి చేసి, రోజువారీ నివేదికలను వెంట వెంటనే ప్రభుత్వానికి సమర్పించాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సంక్షేమ హాస్టళ్లలో చదివే ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య, పౌష్టికాహారం, మెరుగైన వసతులు కల్పించడం ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని, ఇందులో ఎలాంటి అలసత్వం సహించబోమని కలెక్టర్ ఆశిష్ సంగవాన్ స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో వసతి గృహాల వివిధ శాఖల అధికారులు బాన్సువాడ సిపిఓసిబ్బంది పాల్గొన్నారు.

## కోర్కాల్ ఇసుక రీచ్ ను ఆన్లైన్ చేయాలని ట్రాక్టర్ యజమానులు, గ్రామస్తులు , డ్రైవర్ల ధర్నా...

వీణవంక ప్రతినిధి, ఏప్రిల్ 22( తెలంగాణ పత్రిక).



వీణవంక మండలం కోర్కల్ గ్రామంలో గృహ అవసరాల నిమిత్తం వాడుకునే విధంగా, ట్రాక్టర్లకు ఇసుక రీచ్ ను ఆన్లైన్ చేయాలని కోరుతూ,కోర్కాల్ గ్రామస్తులు ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. కోర్కల్ గ్రామంలో ప్రభుత్వ నిబంధనలతో నడుస్తున్న ఇసుక క్వారీ రోడ్డుకు అడ్డంగా టెంట్ వేసి, గ్రామస్తులు, ఇసుక ట్రాక్టర్ల డ్రైవర్లు, ఓనర్లు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ... మల్లారెడ్డి పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విధంగా, గృహ అవసరాల నిమిత్తం మన ఇసుక వాహనం రీచ్ ను మా గ్రామంలో ఏర్పాటు చేయాలని, మా గ్రామంలోని వందలాది ఇసుక ట్రాక్టర్ల యజమానులు, డ్రైవర్లు, గ్రామస్తులు ఉపాధి లేక ఖాళీగా ఉంటున్నామని, ప్రస్తుత పరిస్థితులలో కుటుంబ పోషణ భారంగా మారిందని, ప్రభుత్వం ఆలోచించి, అధికారులతో సమీక్ష చేసి కోర్కల్ గ్రామంలో ఇసుక రీచ్ ను ఏర్పాటు చేసి, కోర్కల్ గ్రామంలోని ట్రాక్టర్ యజమానులను, డ్రైవర్లను, గ్రామస్తులను కాపాడాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తో పాటుగా ట్రాక్టర్ డ్రైవర్ అసోసియేషన్స్, గ్రామస్తులు అధిక సంఖ్యలో ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం





-ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 22, తెలంగాణ పత్రిక

చొప్పదండి నియోజకవర్గం బోయినపల్లి మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో అలాగే తడగొండ గ్రామంలో సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను చొప్పదండి శాసనసభ్యులు, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మేడిపల్లి సత్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు. రైతులు పండించిన ధాన్యానికి సరైన మద్దతు ధర అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు అనంతరం స్తంభంపల్లి గ్రామంలో శ్రీ సుగ్రీవ స్వామి దేవాలయ పునర్నిర్మాణానికి నిర్వహించిన భూమి పూజ కార్యక్రమానికి హాజరై పూజలు నిర్వహించారు. గ్రామ అభివృద్ధితో పాటు ఆధ్యాత్మిక అభివృద్ధికి కూడా ప్రాధాన్యం ఇవ్వాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక నాయకులు, అధికారులు, గ్రామస్తులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# అంగన్వాడి కేంద్రాలకు ఉచిత విద్యుత్ వెలుగులు





-ఉచిత కనెక్షన్లతో ఎన్పీడీసీఎల్ సేవలు: రాజన్న సిరిసిల్ల ఎస్ఈ వేణు మాధవ్ వెల్లడి

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 22, తెలంగాణ పత్రిక

పిల్లల భవిష్యత్తుకు వెలుగులు నింపే అంగన్వాడి కేంద్రాలకు విద్యుత్ సౌకర్యం కల్పించడంలో ఎన్పీడీసీఎల్ కీలక పాత్ర పోషిస్తోంది. రాజన్న సిరిసిల్ల సర్కిల్ పరిధిలో అంగన్వాడీ కేంద్రాలు 1427 ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించామని, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పనిచేస్తున్న అంగన్వాడి కేంద్రాల్లో విద్యుత్ సౌకర్యం లేని కేంద్రాలను సర్వే చేపట్టి విద్యుత్ కనెక్షన్లు జీ+ఖూా పథకం కింద ఉచితంగా అందిస్తామని పేర్కొన్నారు .ఇందులో భాగంగా బుధవారం గంభీరావుపేట గ్రామంలోని అంగన్వాడి కేంద్రాలు నెం. 02 , 09లకు 2 మీటర్లు మంజూరు చేసి ఏర్పాటు చేశామని చెప్పారు. అంగన్వాడి కేంద్రాలకు విద్యుత్ సౌకర్యం కల్పించే పనుల దిశగా మీటర్, మీటర్ బాక్స్ , సర్వీస్ వైర్ , ఎంసీబీ , స్విచ్ బోర్డు , ఎర్తింగ్ ఏర్పాటు చేస్తామని తెలిపారు . పనులు కొనసాగుతున్నాయని ఇవి పూర్తిగా ఉచితమని చెప్పారు. చిన్నారుల కోసం నిర్వహించే ప్రీ-స్కూల్ కార్యకలాపాలు, పోషకాహార పంపిణీ, ఆరోగ్య సేవలు సజావుగా సాగేందుకు విద్యుత్ సౌకర్యం ఎంతో గానో దోహదపడుతుందని తెలిపారు. విద్యుత్ వెలుగులతో అంగన్వాడి కేంద్రాల్లో ఫ్యాన్లు, లైట్లు, తాగునీటి మోటార్లు తదితర పరికరాలు సక్రమంగా పనిచేయడంతో పిల్లలు సౌకర్యవంతమైన వాతావరణంలో విద్యను అభ్యసించగలుగుతున్నారని ఎస్ఈ వేణు మాధవ్ తెలిపారు.

# బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో 9వ రోజు ఉచిత పెరుగన్నం పంపిణి





మిర్యాలగూడ ప్రతినిధి//ఏప్రిల్ 22:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ పట్టణంలో బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో ప్రతిరోజు మధ్యాహ్నం 3వేల మందికి పంపిణీ చేసే ఉచిత పెరుగన్నం పంపిణీ కార్యక్రమం 9వ రోజు ప్రారంభించిన సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ మరియు శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి తనయులు యువ నాయకులు బత్తుల సాయి ప్రసన్న పెరుగన్నం పంపిణీ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి కాలంలో గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణానికి విచ్చేసే ప్రజలకు, రైతులకు, ఉపసమనం కోసం రోజు దాదాపు 3వేల మందికి పంపిణీ చేయడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమం జూన్ 2వ తేదీ వరకు కొనసాగుతుంది అని అన్నారు..ఏరియా ఆసుపత్రి మరియు మున్సిపల్ కాంప్లెక్స్ నందు పంపిణీ జరుగుతుంది అన్నారు..ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేములవాడ పట్టణంలో ఘనంగా ప్రారంభమైన మున్నూరు కాపు కళ్యాణ మండపం

-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేతులు మీదుగా ప్రారంభోత్సవం

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 22, తెలంగాణ పత్రిక





వేములవాడ పట్టణం లో 2వ బైపాస్ రోడ్ లో బుధవారం రోజున వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శ్రీ రాజరాజేశ్వర మున్నూరు కాపు కళ్యాణ మండపం ప్రారంభించినారు ఎమ్మెల్యే మాట్లాడుతూ కళ్యాణ మండపం అన్ని విధాల పేదలకు మధ్యతరగతి వారికి కుల బంధువుల ందరికీ ఉపయో గపడుతుందని పేర్కొన్నారు సమాజంలో వెనుకబడిన తరగతుల అణగారిన వర్గాల అభివృ ద్ధి కొరకు కుల సంఘాలు సమావేశ మందిరాలు కళ్యాణ మండపా లు ప్రభుత్వము ఆర్థిక ఆర్థిక సాయం చేసి నిర్మాణం చేయడం జరుగుతుందని అన్నారు సమాజం లో అందరిని కలుపుక పోవడం వల్లనే అభివృద్ధి జరుగుతుందని అన్నారు. మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ సంఘ నిర్మాణం కొరకు అహర్నిశలు కృషిచేసిన కుల పెద్దలందరికీ ధన్యవాదాలు తెలిపారు ఎప్పటికీ ఐక్యమత్యం గా సంఘ కార్యక్రమాలు చేపట్టడం కులములో పేద మధ్యతర గతి వారికి సహాయకారంగా ఉండాలని కోరారు పట్టణ అధ్యక్షులు కోయినేని బాలయ్య మాట్లాడుతూ సంఘం మండపంనిర్మాణం చేయుటలో నా కార్యవర్గం తో పాటుకుల బాంధవులందరు సాయం చేశారని ఎంపీ బండి సంజయ్ నిధులతోని ఎమ్మెల్యే ఆది శీనన్న నిధులుతో అధ్యక్షులు నామాల పోశెట్టి కృషి బాగా ఉందని అన్నా రు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, కౌన్సిలర్లు తోటరాజు, ఇప్పపూల మమత, కొండ రాజశేఖర్, సిరిగిరి సంగీత, తుమ్ మధు, మాజీ మున్సిపల్ చైర్మన్ రామతీర్థంమాధవి రాజు,సెస్ చైర్మన్ నామాల లక్ష్మిరాజము,మాజీ మున్సిపల్ చైర్మన్ నామాల ఉమా, మున్నూరుకాపు జిల్లా అధ్యక్షులు బొప్ప దేవయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ కూరగాయల కొమురయ్య, జాతీయ కౌన్సిల్ మెంబర్ చిలుక రమేశ్, రాష్ట్ర నాయకులు వరాల దేవయ్య, ఉమ్మడి మున్నూరు కాపు వేములవాడ పట్టణ అధ్యక్షులు ఇప్పపూల అజయ్, నియోజకవర్గ పటేల్ అధ్యక్షులు సార శ్రీనివాస్ పటేల్, రాష్ట్ర నాయకులు వరాల దేవయ్య, వేములవాడ పట్టణ మున్నూరు కాపు కార్యవర్గం సభ్యులు నామాల పోశెట్టి, బింగి శ్రీను, మర్రిపల్లి మల్లేశం, ఆకుల శ్రీనివాస్, నామాల శేఖర్, చిలుక దేవరాజ్, బోనాల శివ,వరిలక్ష్మణ్, సోమినేని మహేష్, బుట్టి రమేశ్,జయరపు శ్రీధర్, ఉప్పుల దేవరాజ్, చేకూర్తి నవీన్, రైకణపేట అంజయ్య, ఇప్పపుల వినోద్,రామతీర్థపు వెంకన్న,కూరగాయల శంకరయ్య, మున్నూరుకాపు కులబంధావులు పాల్గొన్నారు.

# ట్రంక్ కాలువ పనులు వేగవంతం చేసి వర్షాకాలానికే గోదావరి జలాలు అందించాలి







-అధికారులు అలసత్వం వీడి పనులు ముమ్మరం చేయాలి
-గోదావరి జలాలతో ఉభయ జిల్లాలు సస్యశ్యామలం అవుతాయి
-సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ సమీక్షా సమావేశంలో
-మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 22

సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌లో భాగమైన సత్తుపల్లి ట్రంక్ కాలువ పనులను వేగవంతం చేసి రాబోయే వర్షాకాలానికి సత్తుపల్లి ఆయకట్టుకు గోదావరి జలాలు అందించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. బుధవారం సత్తుపల్లి నియోజకవర్గంలోని యతలకుంటలో ఉమ్మడి జిల్లా అధికారులతో కలిసి, అశ్వరావుపేట శాసన సభ్యులు జారే ఆదినారాయణ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్, ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి సమక్షంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ముందుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండలం తొట్టి పంపు నుంచి యతలకుంట వరకు సాగుతున్న సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ కాలువ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న బ్రిడ్జులు, రోడ్డు క్రాసింగ్లు, కాలువ పనుల అమలులో ఉన్న లోపాలు, సమస్యలపై అధికారులకు పలు సూచనలు చేసి, ఎక్కడా నిర్లక్ష్యం చోటు చేసుకోకుండా పర్యవేక్షణను మరింత పెంచాలని సూచించారు అనంతరం జరిగిన సమీక్షా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఇంజనీరింగ్ అధికారులు అలసత్వాన్ని విడిచిపెట్టి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. సత్తుపల్లి ట్రంక్ కాలువ ద్వారా సుమారు 43 కిలోమీటర్ల పొడవున 1.46 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు అందించే లక్ష్యంతో ప్రభుత్వం పనులు చేపట్టిందన్నారు. మొత్తం రూ.700 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన పనుల్లో ఇప్పటివరకు సుమారు రూ.600 కోట్ల విలువైన పనులు పూర్తయ్యాయని తెలిపారు. యతలకుంట టర్మినల్‌కు సంబంధించిన మొత్తం 1.78 కిలోమీటర్ల పనుల్లో చివరి 30 మీటర్ల పనులు మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని 15 రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. గోదావరిలో వరదలు వచ్చేలోపు టర్మినల్ ఎగువ భాగంలోని స్ట్రక్చర్ నంబర్లు 5 నుంచి 10 వరకు ఉన్న పెండింగ్ పనులను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. మే నెలాఖరులోగా అసంపూర్తిగా ఉన్న అన్ని స్ట్రక్చర్ల పనులను పూర్తి చేయాలని, వర్షాకాలానికి ముందే టన్నెల్ ఎగువ భాగంలో ఉన్న ఆరు స్ట్రక్చర్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని సూచించారు. భూసేకరణకు అవసరమైన నిధులు పూర్తిగా మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. కోర్టు కేసులు లేదా భూసంబంధిత సమస్యల కారణంగా ఎక్కడైనా పనులు ఆలస్యమైతే వెంటనే జిల్లా కలెక్టర్ల దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు. చిన్నచిన్న భూ సమస్యల కారణంగా పనులు నిలిచిపోవడం సమంజసం కాదని, రైతులతో చర్చించి సమన్వయంతో సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. సమస్యలను సమయానికి తెలియజేయకుండా పనులు నిలిపివేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. భూసేకరణలో కొన్ని సమస్యలు, అవసరమైన అనుమతులు ఇంకా పూర్తి కావాల్సి ఉన్నప్పటికీ వాటిని త్వరితగతిన పరిష్కరించి పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని తెలిపారు. కోర్టు కేసుల కారణంగా మరో ఒక కిలోమీటర్ కాలువ పనులు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. ఆయకట్టు ఖమ్మం జిల్లా పరిధిలో ఉండగా, నిర్మాణ పనులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో కొనసాగుతున్నందున ఉమ్మడి జిల్లా కలెక్టర్లు, అటవీ, పోలీస్ శాఖల అధికారులు సమన్వయంతో సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఒక్క కిలోమీటర్ పనుల కోసం వేల కోట్ల వ్యయం జరుగుతున్న ఈ ప్రాజెక్టులో చిన్న కారణాల వల్ల పనులు నిలిచిపోవడం సరికాదని మంత్రి స్పష్టం చేశారు. ఏ సమస్య వచ్చినా వెంటనే జిల్లా కలెక్టర్లు లేదా ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. యతలకుంట టన్నెల్ నిర్మాణంపై గత ప్రభుత్వం నిర్ణయం తీసుకోలేదని, ప్రస్తుత ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిర్ణయం తీసుకుని కేవలం రెండు సంవత్సరాల్లో టన్నెల్‌ను పూర్తి చేసినట్లు తెలిపారు. ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్, సూపరింటెండింగ్ ఇంజనీర్ ప్రత్యేక దృష్టి పెట్టి అవసరమైతే అదనపు సిబ్బందిని నియమించి రాత్రింబవళ్లు పని చేసి ఈ సీజన్‌లోనే నీరు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాజీవ్ కాలువ స్టెబిలైజేషన్ ద్వారా ఇప్పటికే సుమారు 1.35 లక్షల ఎకరాలకు నీరు అందించామని మంత్రి తెలిపారు. ఈ సంవత్సరం నాగార్జునసాగర్ జలాలు అందకపోయినా వైరా ఆయకట్టు, తల్లాడ, కల్లూరు, పెనుబల్లి మండలాలకు గోదావరి జలాలను మళ్లించే అవకాశం ఉందన్నారు. అదేవిధంగా సత్తుపల్లి ట్రంక్ కాలువ ద్వారా వేంసూరు, దమ్మపేట మండలాలకు కూడా నీరు అందించే అవకాశముందని అన్నారు . నాలుగో పంప్ హౌస్ పనులు పూర్తి అయితే వచ్చే సంవత్సరం అశ్వరావుపేట, దమ్మపేట మండలాలకు గోదావరి జలాలు అందించవచ్చని తెలిపారు. దీంతో మొత్తం 110 కిలోమీటర్ల మేర కాలువ వ్యవస్థ పూర్తవుతుందని, మెయిన్ కాలువతో పాటు మూడు పంప్ హౌస్‌లను వినియోగించి గోదావరి జలాలను ఉభయ జిల్లాల్లోని 8 నియోజకవర్గాలకు సరఫరా చేసే అవకాశం కలుగుతుందని అన్నారు. పాలేరు ప్రాంతానికి గోదావరి జలాలు చేరాలంటే జూలూరుపాడు టన్నెల్ పనులు పూర్తి చేయాల్సిన అవసరం ఉందని, దానిపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. అలాగే ఈ ప్రాజెక్ట్ ద్వారా ఉభయ జిల్లాల్లోని మధ్య తరహా ఇరిగేషన్ ప్రాజెక్టులకు నీరు అందించడమే కాకుండా మారేళ్లపాడు లిఫ్ట్ ఇరిగేషన్‌ను పూర్తి చేసి పినపాక నియోజకవర్గంలో 16,500 ఎకరాలకు నీరు అందించే లక్ష్యంతో ఉన్నామని తెలిపారు. సీతారామ ప్రాజెక్ట్‌కు సంబంధించిన డిస్ట్రిబ్యూటరీ కాలువల నిర్మాణానికి ఇప్పటికే అన్ని నియోజకవర్గాల్లో టెండర్లు పిలిచినట్లు తెలిపారు. జిల్లా యంత్రాంగం సమన్వయంతో భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కృషి చేస్తేనే ప్రాజెక్ట్‌ను నిర్దేశిత కాలంలో పూర్తి చేసి ఉభయ జిల్లాలను సస్యశ్యామలంగా మార్చగలమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఈ సమావేశంలో ప్రజా ప్రతినిధులు, ఉభయ జిల్లాల ఇంజనీరింగ్ ఇరిగేషన్ పోలీస్ ఫారెస్ట్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఐటీడీఏ ఆధ్వర్యంలో రెగ్యులర్ డి ఎల్ ఈ డి ప్రవేశం

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 22



2026-28 విద్యా సంవత్సరమునకు గాను రాష్ట్రంలోని ఏజెన్సీ షెడ్యూల్ ప్రాంత గిరిజన అభ్యర్థుల సంక్షేమార్థం భద్రాచలం ఐటిడిఏ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ప్రత్యేక గిరిజన డి.ఎల్.ఈడి కళాశాలలో తెలుగు మీడియం (12 బ్యాచ్) రెగ్యులర్ డి. ఎల్. ఇ డి కోర్సులో ప్రవేశం నిమిత్తం ఏజెన్సీ షెడ్యూల్డ్ ప్రాంత గిరిజన అభ్యర్థుల నుండి నేరుగా దరఖాస్తులను కోరుతున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ బుధవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఉపాధ్యాయ విద్యా కళాశాలలో మొత్తం 50 సీట్లు కలవని, కళాశాలలో ప్రవేశానికి అర్హతలు తెలంగాణకు చెందిన అభ్యర్థులు ఏజెన్సీ షెడ్యూల్ ప్రాంతములకు చెందిన గిరిజన అభ్యర్థులై ఉండవలెనని, మే/జూన్ 2026 కానీ అంతకు ముందు కానీ ఇంటర్మీడియట్ పాసై కనీసం 45 శాతం మార్కులు సాధించి ఉండాలని, సంబంధిత ఇంటర్మీడియట్ పరీక్షలో సాధించిన మెరిట్ ని బట్టి ఎంపిక జరుగుతుందని, ప్రభుత్వ నియమ నిబంధన ప్రకారము మహిళలకు ప్రత్యేక కేటగిరి వారికే సీట్లు రిజర్వు చేయబడ్డాయని, ప్రభుత్వ ఉత్తర్వులు నెంబర్ 01. తేదీ 04-08-2014, నెంబర్ 63. తేదీ 28-10-2013, నెంబర్ 22. తేదీ 29-05-2014 నెంబర్ 10. తేదీ 12-04-2017 ప్రకారం పూర్తి మెరిట్ ఆధారంగా ఎంపిక చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కళాశాలలో ప్రవేశానికి ప్రాస్పెక్టస్ దరఖాస్తులు ఉచితంగా లభిస్తాయని, ఏటూరు నాగారం, ఉట్నూర్, మన్ననూరు ఐటిడిఏ కార్యాలయంలలోను గిరిజన డి ఎల్ ఈ డి కళాశాల భద్రాచలం నందు ప్రోస్పెక్టరేస్ దరఖాస్తులు ఉచితంగా పొందవచ్చునని ఆయన అన్నారు. దరఖాస్తు పోస్టు ద్వారా పొందగోరు అభ్యర్థులు తమ సొంత అడ్రస్ గల కవర్ (రు.10/-స్టాంపుతో)ను ప్రిన్సిపాల్, గిరిజన విద్యా కళాశాల, భద్రాచలంకు పంపి పొందవచ్చునని, దరఖాస్తు మరియు ప్రాస్పెక్టస్ క్షుణ్ణంగా చదివి దరఖాస్తుని సక్రమంగా పూర్తి చేసి వచ్చేనెల 11 వ తారీకు వరకు సమర్పించాలని ఆయన కోరుతూ అసంపూర్తి దరఖాస్తులు తిరస్కరించబడునని అన్నారు. మరిన్ని వివరాలకు 9959575539, 8639084543, 8309972776 ఫోన్ నెంబర్లను సంప్రదించి వివరాలు తెలుసుకోవాలని ఆయన కోరారు.

## చిన్నారులకు అంగన్వాడి కేంద్రాలే మూల స్తంభాలు

-సీతారాంపురం సర్పంచ్ బస్వ ఎలేంద్ర

దేవరుప్పుల, ఏప్రిల్ 22 (తెలంగాణ పత్రిక):



చిన్నారులకు అంగన్వాడీ కేంద్రాలే మూల స్తంభాలు అని సీతారాంపురం సర్పంచ్ బస్వ ఎలేంద్ర అన్నారు. బుధవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు గ్రాడ్యుయేషన్ డే ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ ఎలేంద్ర హాజరై కార్యక్రమాన్ని తిలకించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ బిడ్డ పుట్టిన తర్వాత తల్లి సంరక్షణలో పెరిగాక ఆ చిన్నారిని అంగన్వాడీ కేంద్రాలకే పంపుతున్నారన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులకు అక్షరాభ్యాసం తో పాటు మంచి బుద్ధులు నేర్పించి చదువుపై ఆసక్తి ఉండేవిధంగా చేయాల్సిన బాధ్యత అంగన్వాడీ టీచర్లపై ఉందన్నారు. చిన్నారుల్లో అంగన్వాడి విద్యనే ప్రధమంగా కీలకమన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ పద్మ, ఉపాధ్యాయురాలు స్వరూప, అంగన్వాడీ టీచర్లు పానుగంటి అన్నపూర్ణ, పెండం సువర్ణ, పైండ్ల యాక లక్ష్మి, ఆయాలు, గర్భిణీలు, బాలింతలు, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మహాకారుణ అహింసా సద్భావన ర్యాలీ

తెలంగాణ పత్రిక/దమ్మపేట(ఏప్రిల్ 22)




దమ్మపేట మండల కేంద్రంలో మందలపల్లి పిరమిడ్ స్పిర్చువల్ సొసైటీ మూమెంట్ వారి ఆధ్వర్యంలో 7 రోజుల జ్ఞాన సప్తాహం లో భాగంగా బుధవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ధ్యానం చేయడం ద్వారా ప్రశాంతత, ఏకాగ్రత, జ్ఞాపకశక్తి లభిస్తుందని తద్వారా ఆత్మ జ్ఞానంతో పాటు ఆరోగ్యం లభిస్తుంది అని లబ్ది పొందిన సాధకులు తెలిపారు. జీవహింస వద్దు - శాఖాహారం ముద్దు, ఏ జీవిని చంపే హక్కు ఎవరికి లేదు, ప్రేమించు ప్రేమించు ప్రతీ జీవిని ప్రేమించు ప్లకార్డులు చేత పట్టుకొని, నినాదాలు చేసిన శాఖాహార ప్రియులు, మానవులంతా శాకాహారులు కావాలని ర్యాలీలో పాల్గొన్న వక్తలు కోరారు. ఈ కార్యక్రమంని విజయవంతం చేసినందుకు నిర్వాహకులు వడ్లమూడి శ్రీనివాసరెడ్డి, శ్రీను, రజిని సప్తాహం మరియు ర్యాలీ లో పాల్గొన్న ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

# బీడీ కార్మికులకు పెరిగిన కూలి వెంటనే అమలు చేయాలి

-ము. శం. రమేష్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 22, తెలంగాణ పత్రిక




బీడీ కార్మికులకు 1000 బీడీలకు పెరిగిన వేతనం ?268.30 పైసలు ఏప్రిల్ నెల నుండి అమలు చేయాలని బీడీ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు ము. శం. రమేష్ డిమాండ్ చేశారు. బుధవారం అమృత్‌లాల్ శుక్ల కార్మిక భవనంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పెరిగిన కరువు భత్యంతో కలిపి 268.30 వేతనం కంపెనీ యాజమాన్యం వెంటనే చెల్లించాలని కోరారు. అలాగే తక్కువ కూలి ఇస్తూ పిఎఫ్ అమలు చేయని నగదు బీడీ కంపెనీలపై కార్మిక శాఖ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. బీడీ కార్మికుల నుండి కంపెనీ యజమానులు నెలకు 2000 బీడీల కూలి కోత విధిస్తూ శ్రమ దోపిడీకి పాల్పడుతున్నారని ఆరోపించారు. నాణ్యమైన ఆకు అందించకుండా నాసిరకం, కలర్ ఆకు ఇచ్చి నాణ్యమైన బీడీలు ఇవ్వాలని కార్మికులను వేధిస్తున్నారని తెలిపారు. 600 గ్రాముల ఆకు కంపెనీలు అందించినా, అందులో సుమారు 300 గ్రాముల ఆకు పగిలినది, నాసిరకం ఉండడం వల్ల కార్మికులు తమ ఖర్చుతో ఆకు కొనుగోలు చేసి బీడీలు తయారు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోందన్నారు. నెలరోజులు పని చేసినా బీడీ కార్మికులకు 3000 నుండి 4000 వరకు మాత్రమే వేతనం వస్తోందని, అందులో సుమారు 1500 వరకు కంపెనీ యజమానులు దోచుకుంటున్నారని విమర్శించారు. నగదు బీడీలు చేయించే యజమానులు ఇంకా ఎక్కువగా దోపిడీ చేస్తూ 1000 బీడీలకు 230 మాత్రమే చెల్లిస్తూ, పీఎఫ్ డబ్బులను కూడా కాజేస్తున్నారని తెలిపారు. దీంతో కార్మికులు తక్కువ కూలితో పాటు పీఎఫ్ ప్రయోజనాలను కూడా కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక శాఖ అధికారులు సరైన చర్యలు తీసుకోకపోవడం వల్ల యజమానులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. రాబోయే రోజుల్లో సిఐటియు ఆధ్వర్యంలో బీడీ కార్మికులను ఐక్యం చేసి, ఏరియా వారీగా కమిటీలు ఏర్పాటు చేసి వారి సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సురం పద్మ, జిల్లా ఉపాధ్యక్షురాలు దాసరి రూప, జిల్లా ఉపాధ్యక్షులు జిందన్ కమలాకర్, సిఐటియు జిల్లా నాయకులు నక్క దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ.....ఎమ్మెల్యే బిఎల్ఆర్

-విధుల పట్ల నిర్లక్ష్యం వస్తే కఠిన చర్యలు ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ ప్రతినిధి//ఏప్రిల్ 22:(తెలంగాణ పత్రిక):-



నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం అక్కడ ఉన్న సిబ్బందికి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా విధుల పట్ల నిర్లక్ష్యం వై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఆసుపత్రి సూపర్డెంట్ ను ఆదేశించారు. ముందుగా ఆసుపత్రిలోని అన్ని వార్డులను సందర్శించి రోగులను కలిసి మాట్లాడుతూ వైద్య సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా మౌలిక సదుపాయాలు సిబ్బంది పనితీరును ఆయన అడిగి పరిశీలించారు. అందరికీ చికిత్స మందులు పంపిణీ ఆహారం విషయంపై ఆరా తీశారు. అదేవిధంగా వైద్యులు నర్సింగ్ సిబ్బంది సమయాన సమయపాలన ఏవిదంగా ఉంది అని ఆయన తనిఖీ చేశారు. అనంతరం పేషెంట్లకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వారికి ట్రీట్మెంట్ సరిగ్గా అందే విధంగా డాక్టర్లు, నర్సులు, నడుచుకోవాలని అన్నారు.

## ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థినికి సన్మానం



తెలంగాణ పత్రిక, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, ఏప్రిల్ 22.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా , బయ్యారం గ్రామానికి చెందిన గుండు పవిత్ర ఇటీవల ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో 989 మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభను చాటడంతో విద్యార్థిని ని మండలంలోని పలువురి ప్రశంసలను అందుకుంది. బి ఆర్ ఎస్ పినపాక మండల అధ్యక్షుడు పగడాల సతీష్ రెడ్డి గుండు పవిత్ర గృహానికి వెళ్లి అభినందించి సాలువాతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని, ఈ విద్యార్థిని తోటి విద్యార్థులకు ఆదర్శమని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాలు సాధించాలని ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ విద్యార్థిని తన విద్యా జీవితంలో అనేక విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువత పాల్గొని విద్యార్థినికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సన్మానం గ్రామంలో విద్యపై ఆసక్తిని మరింత పెంచింది.

## పండగలు జాతరలు మన సంస్కృతికి ప్రతిబింబాలు

**-ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్**




కామారెడ్డి, ఏప్రిల్ 22,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతి నిధి)

కామారెడ్డి జిల్లామాచారెడ్డి మండలం సోమార్‌పేట గ్రామంలో నిర్వహించిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి వార్షిక ఉత్సవాల్లో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. పండుగలు, జాతరలు మన సంస్కృతి సంప్రదాయాల ప్రతిబింబాలని, వాటిని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారిస్తున్నదని, గ్రామీణ దేవాలయాల అభివృద్ధి ద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థ కూడా బలపడుతుందని తెలిపారు. భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా డీసీసీ మాజీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు నర్సింగరావు, రమేష్ గౌడ్, ఇంద్రకరణ్ రెడ్డి, గూడెం శ్రీనివాస్ రెడ్డి, నౌసి నాయక్, దేవరాజ్ గౌడ్, సుతారి రమేష్, తిరుమల గౌడ్, బల్యాల సుదర్శన్, ఐరెని నరసయ్య, రాజగౌడ్, గంప ప్రసాద్, గోనే శ్రీనివాస్ స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మొహమ్మద్ నగర్‌లో షాది ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

-జుక్కల్ ఆర్సి /తెలంగాణ పత్రిక ఏప్రిల్ 22



మొహమ్మద్ నగర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు, డీసీసీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ లబ్ధిదారులకు షాది ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. అనంతరం బీజేపీ, టీఆర్ఎస్‌కు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## బంజపల్లి గ్రామంలో విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం

తెలంగాణ పత్రిక జుక్కల్ ఆర్సి ఏప్రిల్ 22



నిజాంసాగర్ మండలం బంజపల్లి గ్రామంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి డీసీసీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ హాజరై స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, నీటి పారుదల శాఖ అధికారులు, పబ్లిక్ హెల్త్ అధికారులతో ఐడీఓసీలో సమీక్ష





**-ఈ వేసవిలో ఎక్కడా ఇబ్బంది రానీయవద్దు**
**-తాగునీరు సరఫరా, పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి**
**-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 22, తెలంగాణ పత్రిక

జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలో, అన్ని గ్రామాల్లో తాగునీరు నిత్యం సరఫరా చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వేసవికాలం నేపథ్యంలో జిల్లాలో తాగునీరు సరఫరాపై ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, మిషన్ భగీరథ, నీటి పారుదల శాఖ పబ్లిక్ హెల్త్ అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా మున్సిపాలిటీలు, అన్ని మండలాల వారీగా మిషన్ భగీరథ ద్వారా తాగునీరు సరఫరా లక్ష్యం.. ఎంత సరఫరా అవుతుంది.. స్థానికంగా ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు, మిషన్ భగీరథ ఏఈలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

తాగునీరు సరఫరా కోసం ఇంకా ఏమి కావాలో ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రతి మున్సిపాలిటీ, గ్రామాల్లో తాగునీరు సరఫరా, పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. వేసవి నేపథ్యంలో రానున్న 45 రోజులు చాలా కీలకమని స్పష్టం చేశారు. మిషన్ భగీరథ ద్వారా లక్ష్యం మేరకు నీటిని సరఫరా చేయాలని ఆదేశించారు. మున్సిపాలిటీలోని ప్రతి వార్డు, విలీన ప్రాంతాలు, అన్ని మండలాల్లోని గ్రామాలు, చివరి ప్రాంతాలకు నీరు సరఫరాలో ఎక్కడా ఇబ్బంది రాకుండా పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని ఆదేశించారు. నీటి టాంక్ లు, పైప్ లైన్ లలో లీకేజీ లేకుండా చూడాలని, ఇన్ టెక్ వెల్, వాటర్ ట్రీట్ మెంట్ ప్లాంట్లలో మోటార్లు ఎప్పుడూ నడిచేలా ఏర్పాట్లు చేసుకోవాలని, ఇబ్బందులు లేకుండా ముందస్తుగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. నీటి పారుదల శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రాజెక్ట్‌లో నీటి మట్టాన్ని పరిశీలిస్తూ.. ముందుకు వెళ్లాలని సూచించారు. నీటి సరఫరాలో ఎక్కడైనా ఇబ్బందులు వస్తే స్థానికంగా ఉన్న వనరులను వినియోగించాలని తెలిపారు. నీటిని రోజూ క్లోరినేషన్ చేయించాలని, ప్రతి పది రోజులకు ఒకసారి నీటి టాంక్ లు శుభ్రం చేయించాలని ఆదేశించారు. అమృత్ పథకం కింద జిల్లాలో మొదలు పెట్టిన ఓ హెచ్ ఎస్ ఆర్ ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని సూచించారు. గడువులోగా పనులు పూర్తి చేసి.. వినియోగంలోకి తీసుకురావాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే జిల్లా అధికార యంత్రం దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు. సమీక్ష సమావేశంలో మిషన్ భగీరథ ఎస్ఈ అమరేందర్, మిషన్ భగీరథ ఈఈలు అన్వర్, సుమలత, పబ్లిక్ హెల్త్ ఈఈ సంపత్, డీఆర్డీఓ గీత, సీపీఓ శ్రీనివాసాచారి, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి షర్ఫుద్దీన్ తదితరులు పాల్గొన్నారు

# దోమకొండ బాలికల రెసిడెన్షియల్ హాస్టల్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**-విద్యార్థినులతో మమేకమై ఆశయాలు తెలుసుకున్న కలెక్టర్**

కామారెడ్డి ,ఏప్రిల్ 22,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీ ఆశిష్ సంగ్వాన్ బుధవారం దోమకొండ మండలంలోని బాలికల రెసిడెన్షియల్ వసతిగృహాన్ని సందర్శించి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థినులతో మమేకమై, ఒక్కొక్కరితో మాట్లాడి వారి ఆశయాలు, లక్ష్యాలను తెలుసుకున్నారు. "మీరంతా భవిష్యత్తులో మంచి ఉన్నత స్థాయికి ఎదగాలి. క్రమశిక్షణ, పట్టుదలతో చదివి తల్లిదండ్రులకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలి అని విద్యార్థినులకు సూచించారు. వసతిగృహంలో మెనూ ప్రకారం భోజనం సక్రమంగా అందిస్తున్నారా అని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న మౌలిక వసతులన్నీ విద్యార్థినులకు సక్రమంగా అందుతున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. మరుగుదొడ్లు, పారిశుధ్యం విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించి ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని ప్రిన్సిపాల్ గారిని ఆదేశించారు. హాస్టల్‌కు రావడానికి సి.సి. రోడ్డు మంజూరైనప్పటికీ వీధి దీపాలు లేవని ఎంపీడీవో కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై వెంటనే స్పందించిన కలెక్టర్ సంబంధిత జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్, ట్రాన్స్‌కో అధికారులతో మాట్లాడి విద్యుత్ శాఖ సహకారంతో వైరు గుంజి వీధిదీపాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ పనులను గ్రామ పంచాయతీ నిధులు మరియు జిల్లా కలెక్టర్ నిధులతో వెంటనే పూర్తి చేయాలని సర్పంచ్ గారికి సూచించారు. అదేవిధంగా కాంపౌండ్ వాల్ పడిపోయిన విషయాన్ని గమనించి, దాని మరమ్మత్తు



పనులపై జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారితో మాట్లాడి, కాంపౌండ్ వాల్ పునర్నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నర్సయ్య, మాజీ జెడ్పీటీసీ తిరుమల గౌడ్, జిల్లా కోఆర్డినేటర్ శివరాములు, ప్రత్యేక అధికారిణి జ్యోతి, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, తహసీల్దార్ సుధాకర్, ఎంఈఓ విజయ్ కుమార్, ఎంపీఓ రవికుమార్, ప్రిన్సిపాల్ చైతన్య సుధ, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# ఏరియాలో తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన సదస్సు





భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 22

కొత్తగూడెం ఏరియాలోని పీవీకే నెంబర్ 5 లింక్ లైన్ మైన్‌లో సింగరేణి సంస్థ ఉద్యోగుల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకొని, ఎండాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించబడింది. బుధవారం 22-04-2026 న 1వ షిఫ్ట్ 2వ షిఫ్ట్‌లలో హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఈ అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మెయిన్ హాస్పిటల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ లలిత ఉద్యోగులకు ఎండాకాలంలో సంభవించే హీట్ స్ట్రోక్, డీహైడ్రేషన్ వంటి సమస్యల గురించి వివరించి, వాటి నివారణకు తగిన జాగ్రత్తలను సూచించారు. తగినంత నీరు తాగడం, తేలికపాటి ఆహారం తీసుకోవడం, సూర్యరశ్మి నుండి రక్షణ పొందడం వంటి ముఖ్యమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా మైన్ మేనేజర్ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ, ఉద్యోగులు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ వైద్యుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా ఉద్యోగుల్లో ఆరోగ్యంపై అవగాహన మరింత పెరిగింది. ఉద్యోగులు ఈ సూచనలను పాటిస్తూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అధికారులు సూచించారు. సింగరేణి సంస్థ ఇలాంటి ఆరోగ్య అవగాహన కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తూ ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణకు కట్టుబడి ఉందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెయిన్ హాస్పిటల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ లలిత తో పాటు మైన్ మేనేజర్ శ్యామ్ ప్రసాద్ వెల్ఫేర్ ఆఫీసర్ షకీల్ , ఏఐటీయూసీ పిట్ సెక్రెటరీ భూక్యా రమేష్ , ఐఎన్టీయూసీ పిట్ సెక్రెటరీ చిలక రాజయ్య ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

**-ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి సిఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి రవినాయక్.**

మిర్యాలగూడ ప్రతినిధి//ఏప్రిల్ 22:(తెలంగాణ పత్రిక):-

గ్రామ పంచాయతీలలో సేవలందిస్తున్న అంగన్వాడీ, ఆశా వర్కర్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది వివోఎ లు మధ్యాహ్న భోజన కార్మికులు, స్వీపర్లు, స్కావెంజర్ల సమస్యలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సిఐటియు సమన్వయ కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు నిర్వహించిన సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి రవినాయక్ మాట్లాడుతూ గ్రామ స్థాయిలో కీలక సేవలు అందిస్తున్న ఈ కార్మికులు తక్కువ వేతనాలతో, అనేక సమస్యలతో బాధపడుతున్నారని తెలిపారు. వారికి కనీస వేతనం ఉద్యోగ భద్రత, పింఛన్ సదుపాయాలు కల్పించడం అత్యవసరమని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వారి డిమాండ్లను అమలు చేయకపోతే, భవిష్యత్తులో ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. సమావేశంలో పలువురు నాయకులు పాల్గొని కార్మికుల సమస్యలపై చర్చించారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి వీరేపల్లి వెంకటేశ్వర్లు, ఇంద్రపల్లి సైదమ్మ,




మంజుల, శాంతి, మంగమ్మ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# చుక్కాపూర్ లో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన షబ్బీర్ అలీ

కామారెడ్డి, ఏప్రిల్ 22,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతి నిధి)

కామారెడ్డి జిల్లామాచారెడ్డి మండలం చుక్కాపూర్ గ్రామంలోని శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి ఆలయంలో భక్తి వాతావరణం నడుమ పలు అభివృద్ధి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఆలయ ఆవరణలో దాతల సహకారంతో నిర్మించిన కాలక్షేప (ఆశీర్వచన) మండపాన్ని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ప్రారంభించారు. అలాగే భక్తుల నివాసార్థం నిర్మించిన గృహాల ప్రారంభోత్సవం నిర్వహించడంతో పాటు పలు కాటేజ్ పనులకు శంకుస్థాపన చేశారు. గత సంవత్సరం శంకుస్థాపన చేసిన పనులకు ఏడాది వ్యవధిలోనే ప్రారంభోత్సవం జరగడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా ఆలయ పాత కమిటీ అధ్యక్షులు మరియు పాలకవర్గ సభ్యుల పదవీకాలాన్ని మరో మూడు సంవత్సరాల పాటు పొడిగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్‌గా శనిగరం కమలాకర్ రెడ్డి కొనసాగుతుండగా, సభ్యులుగా బండారి యాదగిరి రెడ్డి, గట్టగోని రామ గౌడ్, కొత్త కాపు రాజారెడ్డి, పాత లక్ష్మీరాజ్యం, ఎర్రబోయిన దేవయ్య, కందాడి బాల్ రెడ్డి, కర్రోల్ల శంకర్ గౌడ్, నల్ల అంజయ్య, చింతల నర్సింలు కొనసాగనున్నారు. ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ చుక్కాపూర్ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం ఎంతో మహిమగలదని,



స్వామివారి అనుగ్రహంతోనే తనకు ఆలయ అభివృద్ధి చేసే అవకాశం కలిగిందని తెలిపారు. మతభేదాలు లేకుండా భక్తి భావంతో సేవ చేయడం తన అదృష్టమని పేర్కొన్నారు. మండుతున్న ఎండల్లో కూడా భారీ సంఖ్యలో వచ్చిన భక్తులను స్వాగతిస్తూ, ఆలయానికి రోడ్డు విద్యుత్ సౌకర్యాలు కల్పించడం తనకు లభించిన భాగ్యమని అన్నారు. చైర్మన్ కమలాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ అభివృద్ధి విశేషంగా జరిగిందని ప్రశంసిస్తూ, అందుకే ఆయనను తిరిగి చైర్మన్‌గా నియమించామని తెలిపారు. ప్రతి ఆదివారం ఆలయం భక్తులతో కిక్కిరిసిపోతుందని, కోరికలు కోరిన వారికి స్వామివారు వరప్రదుడిగా నిలుస్తారని అన్నారు. భవిష్యత్తులో కూడా ఆలయ అభివృద్ధికి తాను శాయశక్తులా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు నర్సింగరావు, రమేష్ గౌడ్, ఇంద్రకరణ్ రెడ్డి, గూడెం శ్రీనివాస్ రెడ్డి, నౌసి నాయక్, దేవరాజ్ గౌడ్, సుతారి రమేష్, తిరుమల గౌడ్, బల్యాల సుదర్శన్, ఐరెని నరసయ్య, రాజగౌడ్, గంప ప్రసాద్, గోనే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఫరీద్‌పేట్ గ్రామ పంచాయతీలో అక్రమాల ఆరోపణలు

**-తీర్మానాలు లేకుండా నిధుల వినియోగం**
**-ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీకి వార్డు సభ్యుల ఫిర్యాదు**

కామారెడ్డి , ఏప్రిల్ 22,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాపాల్వంచ మండలం ఫరీద్‌పేట్ గ్రామపంచాయతీలో నిధుల వినియోగంపై తీవ్రమైన అక్రమాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. గ్రామానికి చెందిన వార్డు సభ్యులు ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ని కలిసి సర్పంచ్ జీడిపల్లి నర్సింహా రెడ్డి పై ఫిర్యాదు చేశారు. వార్డ్ సభ్యుల ఆరోపణల ప్రకారం గ్రామపంచాయతీ నిధులు ఎలాంటి తీర్మానాలు లేకుండా వినియోగించబడుతున్నాయి. బాడీ మీటింగ్‌లు నిర్వహించకుండా ఖర్చులు చేస్తున్నారని తెలిపారు. వార్డ్ మెంబర్లను పూర్తిగా పక్కన పెట్టి ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆరోపించారు. పాత బిల్లులు చెల్లించకపోవడం, పని చేసిన వారికి డబ్బులు ఇవ్వకపోవడం జరుగుతుండగా, ఎంపిక చేసుకుని కొంతమందికి మాత్రమే చెల్లింపులు చేస్తున్నారని తెలిపారు. ఇది పారదర్శకతకు విరుద్ధమని వార్డ్ సభ్యులు పేర్కొన్నారు. సర్పంచ్ 22-12-2025న పదవిలోకి వచ్చినప్పటికీ, 2023 డిసెంబర్ 2024 ఆగస్టు కాలానికి చెందిన పనులకు రూ. 2,67,327 బిల్లులు డ్రా చేసినట్లు ఆరోపించారు. పదవిలోకి రాకముందు పనులకు బిల్లులు ఎలా తీసుకుంటారన్న ప్రశ్నలు



వ్యక్తమవుతున్నాయి. పాత బకాయిలు చెల్లించాలని అడిగినప్పుడు సర్పంచ్ అవమానకరంగా మాట్లాడినట్లు వార్డ్ మెంబర్లు తెలిపారు. ప్రజల డబ్బును వ్యక్తిగతంగా భావిస్తున్నట్లు వ్యాఖ్యానించారని ఆరోపించారు. ఇంకా బి. ఆర్. ఎస్ ప్రభుత్వ కాలంలో వైస్ ఎంపీపీ, ఇంచార్జి ఎంపీపీగా పనిచేసిన సమయంలో కూడా అనేక అక్రమాలు జరిగినట్లు ఆరోపిస్తూ, ఆ కాలానికి సంబంధించిన వ్యవహారాలపై కూడా సమగ్ర విచారణ జరపాలని కోరారు. ఈ నేపథ్యంలో గ్రామపంచాయతీ నిధుల వినియోగంపై పూర్తి స్థాయి విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ గారిని వార్డ్ సభ్యులు కోరారు. ఈ అంశం గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. పంచాయతీ నిధుల వినియోగంలో పారదర్శకత అవసరమని గ్రామస్థులు అభిప్రాయపడుతున్నారు.

# మడిపెల్లిలో అరైవ్ అలైవ్ జాగృతి కార్యక్రమం

**-200 మందితో బైక్ ర్యాలీ**
**-15 సీసీ కెమెరాల ప్రారంభం**
**-పాల్గొన్న ఎస్పీ డా. శబరీష్**

పాలకుర్తి/తొర్రూరు (తెలంగాణ పత్రిక)ఏప్రిల్ 22,

మహబూబాబాద్ జిల్లాలోని మడిపెల్లి గ్రామంలో Arrive Alive -- మన ఊరు మన బాధ్యత" కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమం ప్రారంభంలో గ్రామానికి చెందిన సుమారు 200 మంది ప్రజలతో కలిసి ఎస్పీ హెల్మెట్ ధరించి బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీ ద్వారా రోడ్డు భద్రతపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన 15 సీసీ కెమెరాలను ఎస్పీ ప్రారంభించారు. గ్రామ భద్రతకు సీసీ కెమెరాలు కీలకమని తెలిపారు. కెమెరాల ఏర్పాటుకు సహకరించిన సర్పంచ్ రామలింగం, దాతలను అభినందించారు. తదుపరి జరిగిన సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల్లో మరణాలను తగ్గించడంలో



హెల్మెట్ వినియోగం అత్యంత అవసరమని పేర్కొన్నారు. గ్రామాల్లో గంజాయి వంటి మత్తు పదార్థాల వినియోగంపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గంజాయి వినియోగం లేదా రవాణాపై సమాచారం అందించిన వారికి రూ. 5 వేల నగదు బహుమతి అందజేస్తామని తెలిపారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. గ్రామాన్ని సురక్షితంగా, మత్తుమందుల రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రజల సహకారం అవసరమని ఎస్పీ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామస్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# గోదాంలో 100 క్వింటల్ల బియ్యం స్వాహా




**-విశ్వసనీయ సమాచారంతో విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారుల తనిఖీ....**
**-పలువురి అధికారులపై అనుమానం ....**
**-200 బస్తాల ప్రభుత్వ బియ్యం మాయం....**
**-దోషులను కఠినంగా శిక్షించాలని ప్రజల డిమాండ్...**

నర్సంపేట/దుగ్గొండి/ ఏప్రిల్ 22 తెలంగాణ పత్రిక

దుగ్గొండి మండలం చలపర్తి గిడ్డంగుల వద్ద ప్రజా పంపిణి నిల్వల వ్యవస్థ పక్కదారి పట్టింది. వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం చలపర్తి గోదాంలో ప్రభుత్వ పంపిణి బియ్యం నిల్వల వ్యవహారం స్థానికంగా



సంచలనం రేపిన ఘటనలో, ప్రభుత్వ గోదాంలో భారీ స్థాయిలో బియ్యం గల్లంతైన విషయం వెలుగులోకి వచ్చింది. విశ్వాసనీయ సమాచారంతో విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారుల దాడులతో ఈ లోటు బయటపడినట్టు సమాచారం. సుమారు 200 బస్తాల బియ్యం కనిపించకుండా పోవడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. రికార్డుల్లో ఉన్న నిల్వలతో వాస్తవంగా ఉన్న బస్తాల సంఖ్య సరిపోలకపోవడంతో అనుమానాలు వ్యక్తమయ్యాయి. దీనిపై గోదాం సిబ్బందిని విచారించగా సరైన సమాధానాలు రాకపోవడంతో విషయం మరింత తీవ్రమైంది. స్థానిక అధికారులు ఘటనపై దర్యాప్తు ప్రారంభించారు. ఇది



సిబ్బంది నిర్లక్ష్యమా, లేక ఉద్దేశపూర్వకంగా జరిగిన అక్రమమా అన్న దానిపై పరిశీలన కొనసాగుతోంది. ఈ ఘటనతో ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది. పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్‌లో ఇలాంటి అవకతవకలు జరగడం ఆందోళన కలిగిస్తోందని.. పూర్తి స్థాయి విచారణ చేసి దోషులను కఠినంగా శిక్షించాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

## ఆర్టీసీ సమ్మెకు న్యూడెమోక్రసీ,ఐ ఎఫ్ టి యు సంపూర్ణ మద్దతు




కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 22 (తెలంగాణ పత్రిక)

ఈరోజు నుండి ప్రారంభమైన ఆర్టీసీ కార్మికుల సమ్మెకు మద్దతుగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ,భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ ఎఫ్ టి యు సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ కొత్తగూడెం డిపో కార్మికుల్ని కలవడం జరిగింది. అనంతరం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు, ఐ ఎఫ్ టి యు జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ సంజీవ్ లు మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులు తలపెట్టిన సమ్మె న్యాయమైనదని దీనిలో కార్మికుల స్వార్థం ఏమీ లేదని ఆర్టీసీ సంక్షేమం కోసం మాత్రమేనని వారు అన్నారు. నేడు ప్రధాన డిమాండ్స్ ఆర్టీసీలో ఆర్టీసీ సంస్థయే కొత్త బస్సులను పెట్టి నడిపించాలని, ప్రభుత్వం ఇవ్వాల్సిన బకాయిలను చెల్లించాలని, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని, యూనియన్లతో చర్చలు జరపాలని, వేతన సవరణ చట్టం తీసుకురావాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా ఇవన్నీ ఉన్నాయని ఈ డిమాండ్స్ ను పరిష్కరించాలని, ఆర్టీసీ యూనియన్లతో చర్చలు జరిపి ఆర్టీసీ కార్మిక సమస్యలను పరిష్కరింపచేసి ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా సమ్మెను విరమింప చేయాలని వారు కోరారు. ఈ సమస్యల పరిష్కారం కోసం జరిగే ఆర్టీసీ సమ్మెకు సంపూర్ణ మద్దతు సంఘీభావం తెలియజేస్తున్నాం అని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఐఎఫ్టీయూ నాయకులు మోత్కూరి మల్లికార్జునరావు,జి సంజీవరావు, లిక్కి నరేష్, జీవన్, సాగర్, కనకాచారి ,రాజేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభం




తెలంగాణ పత్రిక, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, ఏప్రిల్ 22.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని జిల్లా పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రేగ కాంతారావు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం పార్టీ కార్యకర్తల సందడిలో జరిగింది. కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి కార్యాలయాలు కీలకమని పేర్కొన్నారు. పార్టీ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఈ కార్యాలయం కేంద్రంగా పని చేస్తుందని, ప్రజలకు అందుబాటులో ఉండేలా పార్టీ సేవలను మరింత విస్తరించేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కొత్త కార్యాలయం ప్రారంభంతో పార్టీకి మరింత ఉత్సాహం వచ్చిందని నాయకులు అభిప్రాయపడ్డారు.

## హెల్పింగ్ హాండ్స్ సేవలు అభినందనీయం
# బిటిపిఎస్ సిఈ బిచ్చన్న



తెలంగాణ పత్రిక, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, ఏప్రిల్ 22.

సమాజ సేవలో ముందుండే "హెల్పింగ్ హాండ్స్" సంస్థ చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని సిఈ బిచ్చన్న పేర్కొన్నారు. హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బ్యాగులు పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన సంస్థ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. హెల్పింగ్ హాండ్స్ వంటి సంస్థలు ముందుకు రావడం వల్ల అవసరమైన వారికి సమయానికి సహాయం అందుతోందని ఆయన పేర్కొన్నారు. యువత సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని సమాజానికి తోడ్పాటు అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నాగయ్య, సీతంపేట సర్పంచ్ శివశంకర్, బోటుగూడెం సర్పంచ్ నుప బాపనమ్మ, భూపాలపట్నం సర్పంచ్ స్వప్న, వివిధ గ్రామపంచాయతీలో ఉపసర్పంచులు, సెక్రటరీలు అశోక్, జ్యోతి, స్థానికులు నవీన్, సంపత్, బిటిపిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వికాస తరంగిణి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



నర్సంపేట ఏప్రిల్ 22 తెలంగాణ పత్రిక

అంబేద్కర్ సెంటర్ సర్కిల్ పాకాల్ రోడ్డు నందుగల చిలువేరు చక్రపాణి జ్యువెలర్స్ నందు చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చేటందుకు సహకారం అందించిన చిలువేరు చక్రపాణి జ్ఞాపకార్థం వారి కుమారుడు సాయి శ్రీనివాస్ కృష్ణవేణిలు సహకారం అందించగా మున్సిపాలిటి చైర్మన్ పెండెం లక్ష్మీ రామానంద్ చైర్మన్ గంధం నరేందర్ వైస్ చైర్మన్ వార్డు కౌన్సిలర్ వేముల సాంబయ్య వికాస్ తరంగణి అధ్యక్షులు ఎంవి కృష్ణారావు సెక్రటరీ దాస్యం రంగనాథ స్వామి సలహాదారు లు సట్ల వీరయ్య వేంశెట్టి శ్రీనివాసు ఉపాధ్యక్షులు నాగమల్ల నరసింహస్వామి తదితరులు పాల్గొని చలివేంద్ర ఏర్పాటు చేసి ప్రారంభం చేశారు, రవాణా అధికంగా ఉన్న ప్రదేశశీ బాటసారులకు ఎండ ప్రజల దాహార్తిని తీర్చారు వికాస తరంగణి సేవా కార్యక్రమాల్లో భాగంగా ఈ చలివేంద్ర ఏర్పాటు జరిగింది అని అధ్యక్షులు ఎంవి కృష్ణారావు తెలియజేసినారు.

## చర్లపాలెంలో వడ్ల కొనుగోలు కేంద్రం, చలివేంద్రం ప్రారంభం



పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక)ఏప్రిల్ 22

తొర్రూరు మండలం చర్లపాలెం గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రం, చలివేంద్రాన్ని బుధవారం ఘనంగా ప్రారంభించారు. రైతులకు మద్దతుగా ఏర్పాటు చేసిన ఈ కేంద్రాన్ని తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సరైన ధరలు అందేలా కొనుగోలు కేంద్రాలు ఉపయోగపడతాయని తెలిపారు. వేసవి దృష్ట్యా ఏర్పాటు చేసిన చలివేంద్రం ద్వారా గ్రామ ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుంచు సంతోష్, గ్రామ సర్పంచ్ ధర్మారపు మహేందర్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎక్కటి నాగిరెడ్డి, ఉప సర్పంచ్ జీనుగా రవీందర్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ అధ్యక్షుడు బిరెల్లి మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే మండల నాయకులు హనుమాన్ల నరేందర్ రెడ్డి, చిట్టిమల్ల మహేష్, గజ్జి దర్గయ్య, హనుమాన్ల యాకోబు రెడ్డి, మల్లయ్య, సోమ సత్తయ్య చారి, మాజీ ఉపసర్పంచ్ ధర్మారపు శ్రీను హాజరయ్యారు. వార్డ్ సభ్యులు గజ్జి యాకన్న, పులిగుజా యాకన్న, ప్రకాష్, సింగారపు యాకయ్య, కాలుసాని సుధాకర్ రెడ్డి, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## కామారెడ్డిలో బందోబస్తుతో నడిచిన బస్సులు



కామారెడ్డి, ఏప్రిల్ 22,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ కార్మికుల సమ్మె కొనసాగుతోంది. బస్సులను కదలనిచ్చేది లేదని ఆయా జిల్లాల్లో కార్మికులు భీష్మించుకుని కూర్చున్నారు. కామారెడ్డి పట్టణంలో ఆర్డీవో ఆధ్వర్యంలో బస్సులు డిపో నుంచి బయటకు వచ్చాయి. డిపో మేనేజర్ సహకారంతో పట్టణంలో ఆర్టీసీ సమ్మె కొనసాగుతుండగా ఆర్డీవో ఎన్వై గిరి కార్మికులతో మాట్లాడి సమ్మె విరమించాలని సర్దిచెప్పే ప్రయత్నం చేసినా ఫలించలేదు. దాంతో డిపో మేనేజర్తో మాట్లాడి పోలీసు బందోబస్తు మధ్య ప్రైవేట్ డ్రైవర్ను ఏర్పాటు చేసి నిజాంసాగర్ బస్సును డిపో నుంచి బయటకు తీసుకువచ్చారు. బస్టాండ్ నుంచి బస్సు బయటకు వెళ్లే దారిలో కార్మికులు అడ్డుగా ఉండడంతో లోపలికి వెళ్లే దారి నుంచి బయటకు తేవడానికి పోలీసులు, అధికారులు ఏర్పాట్లు చేశారు. ఆర్డీవో, డిపో మేనేజర్, సీఐ ప్రైవేట్ డ్రైవర్కు నచ్చజెప్పి పోలీసు సిబ్బందిని ఎక్కించి బందోబస్తు మధ్య బస్సును బయటకు తీసుకొచ్చారు. దీంతో ఆర్టీసీ కార్మికులు బస్సును అడ్డుకుని భైఠాయించారు. దాంతో ఆర్డీవో మరోసారి కార్మికులతో మాట్లాడారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకోవాలని కోరారు. సమ్మెను ఆపేయాలని తాము చెప్పడం లేదని, రెండు మూడు బస్సులు ఇక్కడినుంచి బయలుదేరితే ప్రజల ఇబ్బందులు తొలగుతాయని నచ్చజెప్పడంతో కేవలం రెండు బస్సులు మాత్రమే బయటకు వెళ్లేందుకు ఒప్పుకున్నారు. రెండు బస్సులు వెళ్లిన తర్వాత మరో నాలుగు బస్సులను బయటకు పంపడానికి సిద్ధంగా ఉంచగా కార్మికులు రెండువైపులా బస్సులు బయటకు వెళ్లకుండా అడ్డుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్. సుధాకర్ గౌడ్, విభాగాధిపతి డాక్టర్ డి. సబితా, డాక్టర్ టీ. ప్రతిజ్ఞ, డాక్టర్ నారాయణ గుప్తా, ఏపిఆర్ఓ డా.సరిత పిట్ల, ఉమెన్స్ అసిస్టెంట్ డైరెక్టర్ వైశాలి, డాక్టర్ ఇంద్రకరణ్ రెడ్డి, డాక్టర్ కనకయ్య, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, మహిపాల్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న రైతులకు మద్దతుగా బిఆర్ఎస్ పార్టీ..

-నేడు నెక్కొండ, నర్సంపేట,నల్లబెల్లి మండలాల్లో మక్కజొన్నా కొనుగోలు కేంద్రాల వద్ద బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు...

నర్సంపేట ఏప్రిల్ 22 తెలంగాణ పత్రిక



నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ...ఈ సందర్భంగా మాట్లాడుతూ....మార్కుఫెడ్ ద్వారా మక్కల కొనుగోలుకు జీవో జారీ చేయని ప్రభుత్వం.. కొనుగోలు కేంద్రాలను పెంచకుండా రైతులను ఇబ్బంది పెడుతున్న ప్రభుత్వం.. కెసిఆర్ ప్రభుత్వంలో నర్సంపేటలో 42 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తే.. నేడు కేవలం 6 కొనుగోల కేంద్రలను మాత్రమే ఏర్పాటు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం.. 20 రోజులుగా నిలిచిపోయిన కొనుగోళ్ళు.. ఒక్క మక్కాజొన్నా రైతుకు కూడా ఇప్పటివరకు ప్రభుత్వం డబ్బులు చెల్లించలేదు 45 రోజుల నుండి 90 రోజుల వరకు అంటూ వాయిదాలు పెడుతుంది... రైతులకు గత్యంతరం లేక ప్రైవేటు వ్యాపారస్తులకు తక్కువ ధరకు అమ్ముకుంటున్న రైతులు... గన్ని సంచుల కొరతతో 45 డిగ్రీల ఎండలో రోడ్లపైనా అవస్థలు పడుతున్న రైతులు.... నర్సంపేట నియోజకవర్గ పరిధిలో 70 వేల ఎకరాలకు పైగా రైతులు ఈ యాసంగిలో మక్కాజొన్నా సాగు చేయడం జరిగింది. ప్రభుత్వం మక్కల కేంద్రాలను సరిపడ ఏర్పాటు చేయడంలో మరియు మక్కలను కొనడంలో పూర్తిగా విఫలమైంది. మక్కల కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం నామమాత్రంగా ప్రారంభించిది... రూ. 2400 మద్దతు ధర ఉన్న మొక్కజొన్నను ప్రయివేట్ వ్యక్తులకు రూ. 1600 నుండి 1800 లకు రైతులు అమ్ముకుంటున్నరు, గతంలో కెసిఆర్ ముందు చూపుతో రైతులకోసం ఏ ఇబ్బంది లేకుండా నీళ్లు, రైతుబంధు, కొనుగోళ్ళ సెంటర్లు ఏర్పాటు చేస్తే ఈ ప్రభుత్వం రైతుల పాలిట శాపం లా తయారైంది ఇప్పటికైనా ఈ అసమర్ధ కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే మొద్దు నిద్రలేచి అన్ని గ్రామాల్లో మక్కల కొనుగోలు సెంటర్లు ప్రారంభించాలి, నియోజకవర్గ వ్యాప్తంగా 6 కొనుగోలు కేంద్రాలను మాత్రమే ప్రారంభించి చేతులు దులుపుకోవాలని చూస్తుంది ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి, మొక్కజొన్నను ప్రభుత్వం మద్దతు ధరకు కొని రైతులను ఆదుకోవాలి లేని పక్షంలో రైతులకు మద్దతుగా రేపటి నుండి నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా నిరసన, ధర్నా కార్యక్రమాలు చేపడతాం, దీనికి ఈ ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుంది అని హెచ్చరించారు...

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే నిరుపేదల సొంతింటి కల సహకారం..





-నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్..

నర్సంపేట ఏప్రిల్ 22 తెలంగాణ పత్రిక

నర్సంపేట పట్టణ పరిధిలోని 9వ వార్డు స్థానికులు ఆకుతోట కళావతి..శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి సహకారంతో మంజూరైన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమానికి..ముఖ్య అతిథిగా హాజరై వారి సొంతింటి కల నెరవేరిన సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేసిన మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్ ..ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ..పేద ప్రజల సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని,ప్రతి పేద కుటుంబానికి ఇల్లు ఉండాలని ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్నికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ప్రజాపాలనలో భాగంగా వచ్చిన ఇళ్ల దరఖాస్తులను పరిశీలించి, విడతల వారీగా అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఇల్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వం రూ. 5 లక్షల ఆర్థిక సహాయాన్ని అందించడం జరుగుతుంది అని తెలిపారు. ఇది ప్రజా ప్రభుత్వమని,పేదల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , స్థానిక శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. అనంతరం ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి కి ఎల్లవేళల రుణపడి ఉంటామని తెలియజేస్తూ, మున్సిపల్ చైర్ పర్సన్ నీ శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది..ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి,మాజీ పట్టణ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బండి రమేష్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొల్లూరి మధుకర్, కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు మెర్గు కిరణ్, ఉప్పల శాలూమ్, దేవోజు హేమంత్, మైదం రాకేష్, చీకటి శివమణి తదితరులు పాల్గొన్నారు..

# పర్యావరణాన్ని కాపాడుదాం ప్లాస్టిక్ వినియోగాన్ని నివారిద్దాం.. గుంటూరు బ్రదర్స్





మిర్యాలగూడ ప్రతినిధి//ఏప్రిల్ 22:(తెలంగాణ పత్రిక):-

నేటి బాలలే రేపటి సమాజ నిర్మాతలని పాఠశాల స్థాయి నుండే పర్యావరణశీ పట్ల అవగాహనా కలిగివుండి దరిత్రి ని కాపాడాల్సిన అవసరం ప్రతీ విద్యార్థి పై ఉందని గుంటూరు బ్రదర్స్ చంద్రశేఖర్, రామ్మోహన్ అన్నారు. నేను నా మిర్యాలగూడ ప్రోగ్రామ్ లో మిర్యాలగూడ యంయల్ఏ బీయల్ఆర్ బ్రదర్స్ సేవలను స్పూర్తి గా తీసుకొని ఏప్రిల్ 22 దరిత్రి దినోత్సవం మరియు తమ తండ్రి గుంటూరు వెంకటేశ్వర్లు వర్ధంతి సందర్భంగా ఎన్ఎస్పి క్యాంపు ప్రాథమిక పాఠశాల మరియు క్యాంపు ఉర్దూ మీడియం, బంగారిగడ్డ ప్రాథమిక పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు సుమారుగా 200 లు స్టీల్ బాటిల్స్ ను గుంటూరు కుటుంబ సభ్యులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పేద విద్యార్థులు చదువుతున్న పాఠశాలలకు ప్లాస్టిక్ బాటిల్స్ వినియోగించకుండా స్టీల్ బాటిల్స్ అందజేయడం అభినందనీయం అని అన్నారు. ఉపాధ్యాయులు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ గతం లో కూడా గుంటూరు బ్రదర్స్ పిల్లలకు నోట్ బుక్స్ పంపిణి చేశారని, పెన్షన్ భవనం దగ్గర వృద్ధులు కూర్చోవడానికి వీలుగా సిమెంట్ బెంచీలు ఏర్పాటు చేయడం తో పాటు అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న చంద్రశేఖర్, రామ్మోహన్ కుటుంబ సభ్యులను అభినందిస్తూ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంటూరు కుటుంబ సభ్యులు అరుణ, సుజాత, కోటేశ్వరి, గజ్జి శ్రవణ్ కుమార్, శ్రీదేవి, సాయిశ్రీ , శ్రీహర్ష, శ్రీహర్ష హెడ్ మాస్టర్ వకుళ ఉపాధ్యాయులు లక్ష్మినారాయణ, ఇందిరా, గీత, ఆదిలక్ష్మి, వెంకట లక్ష్మి, దీప, మల్లేశ్వరి, స్వాతి, పాతిమా, సిబ్బంది బూలక్ష్మి, మధారమ్మ, విధార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి - మనోహరాబాద్ రైల్వే లైన్ పనులు పూర్తి చేయాలి

-క్యాబినెట్ సెక్రటరీ (కోఆర్డినేషన్) సెంట్రల్ సెక్రటేరియట్

-వీసీకి హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి , ఏప్రిల్ 22, తెలంగాణ పత్రిక



కొత్తపల్లి - మనోహరాబాద్ రైల్వే లైన్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని క్యాబినెట్ సెక్రటరీ (కోఆర్డినేషన్) సెంట్రల్ సెక్రటేరియట్ ఆదేశించారు.కొత్తపల్లి - మనోహరాబాద్ రైల్వే లైన్ పనులు, భూ సేకరణ, రైల్వే లైన్ పనులు, ఇతర అంశాలపై క్యాబినెట్ సెక్రటరీ (కోఆర్డినేషన్) సెంట్రల్ సెక్రటేరియట్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అటవీ శాఖ, పరిశ్రమల శాఖ, రెవెన్యూ శాఖ అధికారులతో కలిసి బుధవారం హాజరయ్యారు.వీడియో కాన్ఫరెన్స్ లో ఇండస్ట్రీస్ జీఎం హనుమంతు, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్, ఫారెస్ట్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు తీర్పు రాష్ట్ర ప్రభుత్వానికి చెంపపెట్టు..

**-జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక, న్యాయ విరుద్ధం.**
**-బిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు సుమిత్ర ఆనంద్**

కామారెడ్డి, ఏప్రిల్ 22, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం లో అవకతవకలు జరిగినాయనేది పాలన చేతగాక ప్రజల దృష్టి మళ్లించేందుకు రాజకీయ ప్రేరేపిత అభియోగాలని రుజువైంది అని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు సుమిత్ ఆనంద్ తానోబ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్న కేసీఆర్ మీద కమిషన్ పేరుతో వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ ఎత్తుగడ హై కోర్టు ముందు తుస్సుమన్నది. జస్టిస్ పి సి ఘోష్ కమిషన్, కేసీఆర్ కాళేశ్వరం విచారణ పేరుతో వ్యవహరించిన తీరు, ప్రాథమిక న్యాయ సూత్రాలకు, రాజ్యాంగపర హక్కులకు విరుద్ధమని న్యాయస్థానం స్పష్టం చేసింది. కమిషన్ ఆధారంగా ఎటువంటి చర్యలు తీసుకోవడం కుదరదు అని బల్లగుద్ది స్పష్టం చేసింది. హై కోర్టు వెలువరించిన తీర్పు తాత్పర్యం ఏమిటంటే.. సాక్షులుగా పిలిచిన ( కేసీఆర్ తదితరులు) వారి మీద చర్యలు చేపట్టడం కుదరదు. చర్యలు తీసుకోవాలని అనుకుంటే వారికి ముందస్తు నోటీసులు ఇవ్వాలి. దాంతోపాటు వారి వాదనలుకూడా వినాలి. అటువంటివి ఏమీ లేకుండా సాక్షులుగా పిలిచిన వారిని విచారణ పేరుతో అగౌరవ పరుస్తూ, ఏకపక్షంగా ఉద్దేశాలు ఆపాదిస్తూ, తప్పు పడుతూ, తలకాయ తోక లేకుండా వ్యవహరించడం తప్పు తప్పున్నర. చట్టం న్యాయ వ్యవస్థ పట్ల కనీస అవగాహన లేని కమిషన్ నివేదిక తప్పుల తడక. అటువంటి అసంబద్ధమైన పి సి ఘోష్ నివేదిక ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వమే కానీ కేంద్రమే కానీ, సి బి ఐ ఇంకెవరైనా కానీ ఎటువంటి చర్యలు తీసుకోవడానికి వీలులేదు. హై కోర్టు ధర్మాసనం తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వ చెంపలు పగలగొట్టే తీర్పు. కేసీఆర్ ప్రభుత్వాన్ని రాజకీయ ప్రేరేపిత ఆరోపణల నేపథ్యంలో, ప్రభుత్వంపై మచ్చ వేయాలనే ఉద్దేశంతో కమిషన్‌ను ఉపయోగించిన విధానం ప్రాథమిక న్యాయ సూత్రాలకు విరుద్ధమని న్యాయస్థానం స్పష్టం చేసింది. కమిషన్ విచారణ ప్రక్రియ ఏకపక్షంగా సాగిందని, సంబంధిత వ్యక్తులకు ముందస్తు నోటీసులు ఇవ్వకపోవడం, వారి వాదనలు వినకపోవడం వంటి లోపాల వల్ల ఆ నివేదిక ఆధారంగా ఎటువంటి చర్యలు తీసుకోవడం కుదరదని కోర్టు తేల్చిచెప్పింది. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఇది గట్టి ఎదురుదెబ్బ. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ రైతాంగానికి సాగునీరు, ప్రజలకు తాగునీరు అందించి రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన ప్రతిష్టాత్మక నిర్మాణం. ఈ ప్రాజెక్టును బద్నాం చేయాలనే ప్రయత్నాల మధ్య వచ్చిన ఈ



తీర్పు కేసీఆర్ , హరీశ్ రావుల పై చేసిన ఆరోపణలు తప్పుడువి అనే తేల్చింది. ఈ తీర్పును గౌరవిస్తూ, ప్రస్తుత ప్రభుత్వం అనవసర రాజకీయ ఆరోపణలను విరమించుకోవాలి. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని రాష్ట్ర ప్రభుత్వము తక్షణమే కాలేశ్వరం ప్రాజెక్టును పునరుద్ధరణ పనులు చేపట్టాలి. తెలంగాణ వ్యవసాయానికి సాగునీటిని అందించాలి రైతాంగం సంక్షేమం కోసం చిత్తశుద్ధితో కృషి చేయాలి లేకుంటే రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజలు గట్టిగా బుద్ధి చెబుతారు. ఎవరు ఎన్ని రకాలుగా విమర్శలు చేసినా మరణం చేయాలని చూసినా చివరికి ఎన్నటికైనా ధర్మం గెలుస్తుంది.

# జిల్లా పరిశ్రమల ప్రమోషన్ కమిటీ సమావేశాన్ని వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన జిల్లా కలెక్టర్

**-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 22, తెలంగాణ పత్రిక

జిల్లాలో త్వరగా పరిశ్రమలు స్థాపించి యువతకు ఉపాధి కల్పించేందుకు టీజీఐపాస్ కింద వచ్చిన దరఖాస్తులను నిర్దేశిత సమయంలో జారీ చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ నిర్వహించి పరిశ్రమల స్థాపన, టీజీ ఐపాస్, టీ- ప్రైడ్ పై సంబంధిత శాఖల అధికా రులతో సమీక్షించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ జిల్లాలో టీజీ ఐపాస్ విధానం అమలవుతున్న తీరును ఆరా తీశారు. టీ ప్రైడ్ కింద 27 దరఖాస్తులు రాగా, అనుమతులు జారీ అయ్యాయి. టీజీ ఐ పాస్ కింద 49 దరఖాస్తులు రాగా, ఇప్పటిదాకా 31 అనుమతులు జారీ చేయగా, మిగతావి వివిధ శాఖల అనుమతులు రావాల్సి ఉంది. జిల్లాలో పరిశ్రమల స్థాపనకు వచ్చిన దరఖాస్తులను నిబంధనల మేరకు సకాలంలో అనుమతులు జారీ చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. వివిధ శాఖల వారు జారీ చేసిన అనుమతులను సమీక్షించారు. నూతన పరిశ్రమలకు నిబంధనల మేరకు అనుమతులు జారీ చేయాలని, దీంతో ఉపాధి అవకాశాలు పెరుగుతాయని జిల్లా కలెక్టర్ గరిమ



అగ్రవాల్ తెలిపారు. సమావేశంలో ఇండస్ట్రీస్ జీఎం హనుమంతు, జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ కుమార్, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ స్వప్న, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి సంగీత, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అరెకులు సంక్షేమ సంఘం జిల్లా నూతన కమిటీ ఎన్నిక

**-జిల్లా ప్రధాన కార్యదర్శి గా తుమ్మలపల్లి శ్రీనివాస్**

వరంగల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 22 తెలంగాణ పత్రిక

వరంగల్ జిల్లా ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు బుధవారం రోజు గీసుగొండ మండలశీ కొనయమకుల గ్రామంలో వరంగల్ జిల్లా అరె కులసంక్షేమసంఘశీ అధ్యక్షులు ఓలిగే నర్సింగరావు ఆధ్వర్యశీ లో జిల్లా కమిటీ ని ప్రకటించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా రాష్ట్ర నాయకులు ఇంగ్లీ శివాజీ సుకినే రాజేశ్వరరావు జిల్లా నాయకులు గుండెకారి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రధాన కార్యదర్శులు..**
1 తుమ్మనపల్లి శ్రీనివాస్
2 డోలే చిన్ని
3గుండెకారి జగన్
4 కొడగానే తిరుపతి

కోశాధికారి
కొడగాని మోహన్ రావు

ఉపాధ్యక్షులు
1 శిరీష రాజేశ్వరరావు
2 ల్యాండే రమేష్
3 పుష్కూరి ధర్మేంద్ర
4 కుసుంబ తిరుపతి
5 కొల్లూరి రవీందర్
6 నాగంపల్లి కిరణ్ కుమార్

**ప్రచార కార్యదర్శులు:**
1 దావత్ బాజీ యుగంధర్
2 అంబరగొండ రాజు
3 ఇంగోలి రాజేశ్వరరావు
4 సిర్ల రవీందర్
5 హుస్సేన్ పల్లి విరాట్
6 బేంబిరే మలహర్రావు
7 నాయి కోటి అంజిబాబు

**కార్యదర్శులు;**
1 పకిడి సదానందం
2 కవుడగాని రాజీరు
3 ఎడ్డే రఘుపతి
4 కౌడాగాని శంకర్రావు
5 కుసుంబ సంపత్ రావు



6 గుండెకారి జగదీష్
7 డోబిలరమేష్
8 కొల్లూరి మోహన్రావు
9 వజ్ర రాజు
10 గడ్డి కృష్ణంరాజు

**ముఖ్య సలహాదారులు:**
1 కలువల ఆనందరావు
2 ఇంగే రామారావు
3 వరికెల సాంబశివరావు

మీడియా & సోషల్ మీడియాఇన్చార్జిలు:
1 మదన్ మోహన్ రావు
2 కమలాపురం రాజు

# రోడ్డు ప్రమాదంలో గ్రేహౌండ్స్ కానిస్టేబుల్ మృతి

దేవరుప్పుల, ఏప్రిల్ 22 (తెలంగాణ పత్రిక):



జనగామ సూర్యాపేట రాష్ట్ర రహదారిపై బుధవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో గ్రేహౌండ్స్ కానిస్టేబుల్ మృతి చెందిన సంఘటన సీతారాంపురం సమీపంలో చోటుచేసుకుంది. దేవరుప్పుల ఎస్సై ఊర సృజన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం యాదాద్రి జిల్లా గ్రేహౌండ్స్ కానిస్టేబుల్ గా పని చేస్తున్న గుండాల మండలం బ్రాహ్మణపల్లికి చెందిన ముత్యం మహేష్ -(26) సీతారాంపురం సమీపంలో రోడ్డుపై ఆగి ఉన్న లారీకి ఢీకొని అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. కానిస్టేబుల్ మహేష్ తన అమ్మమ్మ ఊరైన సూర్యాపేట జిల్లా తిరుమలగిరి కి వెళ్లి తిరిగి తన పల్సర్ బైక్ పై వస్తున్న క్రమంలో రోడ్డుపై నిర్లక్ష్యంగా ఆగి ఉన్న లారీని తెల్లవారుజామున 2.45 నిమిషాలకు తగలడంతో తీవ్ర గాయాల పాలై అక్కడికక్కడే మృత్యువాత పడ్డట్టు ఎస్సై వెల్లడించారు. మహేష్ అన్న ముత్యం గోపాల్ ఫిర్యాదు మేరకు ఎస్సై కేసు నమోదు చేసుకుని పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఆయన వివరించారు. ఇట్టి కేసును దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సృజన్ కుమార్ పేర్కొన్నారు.

# బంజపల్లి లో వైభవం వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం

**-పాల్గొన్న ఎమ్మెల్యే**



కామారెడ్డి , ఏప్రిల్ 22,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లానిజాంసాగర్ మండలంలోని బంజపల్లి గ్రామంలో బుధవారం ఆధ్యాత్మిక ఉత్సాహంతో కళకళలాడింది. శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి మందిరంలో జరిగిన విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది. ఈ మహోత్సవానికి జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ తోట లక్ష్మీకాంతరావు , కామారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో మహోత్సవాన్ని విజయవంతం చేశారు. ఈ వేడుకలో గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు భక్తులు పాల్గొని ఒక పండుగ వాతావరణాన్ని సృష్టించారు. అనంతరం నిజాంసాగర్ మండల ముఖ్య నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

# తెలంగాణ డిపోల్లో నిలిచిపోయిన బస్సులు

ఖమ్మం ఏప్రిల్ 22 తెలంగాణ పత్రిక



తెలంగాణలో ఆర్టీసీ కార్మికుల సమ్మెతో స్తంభించిన ప్రజా రవాణా.. ఎక్కడికక్కడే డిపోల్లో నిలిచిపోయిన బస్సులు.. బస్సులు లేక ప్రయాణికుల ఇబ్బందులు.. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసినా సరిపోని బస్సులు.. బస్సుల కోసం బస్టాండుల్లో ప్రయాణికుల పడిగాపులు.. వేసవి సెలవులు కావడంతో ఊళ్లకు బయల్దేరిన జనం.. బస్సులు లేక తీవ్ర ఇబ్బందులు.. ఆర్టీసీ సమ్మెను క్యాష్ చేసుకుంటున్న ప్రైవేట్ టాక్సీలు, ఆటోలు

# బిఆర్ఎస్ నాయకులు రైతులను రెచ్చగొడుతుండ్రు

**-పొద్దు తిరుగుడు రైతులు అధైర్యపడొద్దు ప్రభుత్వం అండగా ఉంటుంది**
**- చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది**
**- గతంలో లాగే కేంద్ర కోట నుండి రాష్ట్ర కోటకు మార్చే ప్రక్రియలో కొంత ఆలస్యం.**
**- ఇంచార్జీ మంత్రి వివేక్ వెంకట స్వామి చొరవతో వెంటనే కొనుగోలు కేంద్రం ప్రారంభం**
**- ఏఎంసీ చైర్మన్ మీసం మహేందర్ యాదవ్**

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 22 (తెలంగాణ పత్రిక):

అధికారంలో వున్నప్పుడు రైతులను పట్టించుకోకుండా దోచుకొని దాచుకొవడానికె సమయం కేటాయించి అధికారం కోల్పోయాక మాత్రం రైతులపై మొసలి కన్నీరు కారుస్తూ... పొద్దు తిరుగుడు కొనుగోలు విషయంలో బిఆర్ఎస్ నాయకులు రైతులను రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుకోవాలి అనుకోవడం సిగ్గుచేటని ఏఎంసీ చైర్మన్ మీసం మహేందర్ యాదవ్ అన్నారు. బుధవారం చిన్నకోడూరు మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో చైర్మన్ మీసం మహేందర్ యాదవ్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో చిన్నకోడూరులో పొద్దుతిరుగుడు కొనుగోలు కేంద్రం లేక రైతులు సిద్దిపేటకు తీసుకువెళితే ట్రాన్స్పోర్ట్ భారం రైతులపై పడొద్దనే ఉద్దేశ్యంతో అప్పటి ఇంచార్జీ మంత్రి కొండాసురేఖ చొరవతో అల్లీపూర్ సొసైటీ ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందాన్నారు. అందులో భాగంగా ఈ సీజన్ లో గతంలో కంటే భిన్నంగా జిల్లాలోనే అత్యధికంగా 1900 వందల ఎకరాల్లో పొద్దుతిరుగుడు సాగు చేస్తే అందుకు అనుగుణంగా ఉమ్మడి జిల్లా ఇంచార్జీ మంత్రి వివేక్ వెంకట స్వామి ఆదేశాలతో గతంలోకంటే ముందుగానే కొనుగోలు కేంద్రం ప్రాంభించారన్నారు. అంతే కాకుండా మా పాలక వర్గం ఆధ్వర్యంలో పొద్దుతిరుగుడు కేంద్రాన్ని సందర్శించి రైతులకు లారీలు రాక ఇబ్బంది పడుతున్నారని తెలిసి వెంటనే ఇంచార్జీ మంత్రి సహాకారంతో సమస్య పరిష్కరించడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వ కోటాలో 2800 క్వింటాల్లు వరకు కొనుగోలు పూర్తి చేసి వెంటనే రాష్ట్ర ప్రభుత్వ కోటకు డైవర్శన్ చేసే ప్రక్రియలో బాగంగా గతంలో లాగానే కొంత గ్యాప్ రావడం జరిగిందన్నారు. ఇట్టి పొద్దు తిరుగుడు కొనుగోలు విషయంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హరీష్ రావు ఆర్థిక మంత్రి హోదాలో వున్నప్పుడు కూడా పొద్దుతిరుగుడు కొనలేక సుమారు 20 రోజుల పాటు కొనుగోలు నిలిచిపోయిన విషయాన్ని గుర్తు చేసారు. అంతేకాకుండా మొక్క జొన్న కొనుగోలు కేంద్రం కూడా ప్రారంభించి రైతులకు సిద్ధంగా ఉంచినా ... బిఆర్ఎస్ నాయకులు ధర్నా చేయడం సిగ్గుచేటన్నారు. హరీష్ రావుకు రైతులపై చిత్త శుద్ధి ఉంటే ఇప్పటికైనా అల్లీపూర్ సొసైటీలో మందు బస్తాల కొనుగోలు మరియు రైతుల రుణాలు జమ విషయంలో తన అనుచరుడు అయిన చైర్మన్ సుమారు 50 లక్షల అవినీతి చేసాడు అని కాంగ్రెస్ కార్యకర్తలు అయినా మేము పిర్యాదు చేసి ధర్నాలు చేస్తే విచారణ చేసి అవినీతి జరిగిందని అధికారులు తెల్చినప్పటికి కమిటీని రద్దు చేసి సొమ్ము రికవరీ చేయకుండా అడ్డుకోవడం హరీష్ రావు సిగ్గుమాలిన తనానికి నిదర్శనమన్నారు. అంతేకాకుండా రైతుల సొమ్ముతో ఏఎంసీ ఆఫీస్ 2017లో సుమారు 60 లక్షల రూపాయలతో బిఆర్ఎస్ నాయకుల కాంట్రాక్టర్ లబ్ధికోసం ఇష్టానుసారంగా నిర్మిస్తే అది చిన్నపాటి వర్షానికి



ఉరిస్తే దానిని ఇప్పటికే రెండు సార్లు మరొక 15 లక్షల తో సరిచేసిన ఘనత హరీష్ రావుకు, తన అనుచరులకె దక్కుతుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వంపై బురద జల్లుడు రాజకీయలు మానుకొని సలహాలు, సూచనలు ఇస్తే బాగుంటుందాన్నారు. పొద్దుతిరుగుడు రైతులు అధైర్యపడొద్దని కాంగ్రెస్ అంటేనే రైతు ప్రభుత్వం అని చివరి గింజ వరకు కొంటుందని ఈ విషయం ఇంచార్జి మంత్రితో మాట్లాడితే సానుకూలంగా స్పందించి వెంటనే కొనుగోలు చేపట్టేలా చూస్తనని హామీ ఇచ్చారాన్నారు. కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ బుస్సా రాజశేఖర్ డైరెక్టర్లు వినోద్, రాజ వర్ధన్ రెడ్డి, మహేందర్ రెడ్డి, విజయ్ రెడ్డి,, భూపతి రెడ్డి ,అశోక్ గౌడ్ , లక్ష్మి, రాజు ,ఎండి సలీం, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు సందబోయిన పరుశురాం, గ్రామ అధ్యక్షులు గొట్టిపర్తి చందు, నక్కరాజు, హరిబాబు తదితరులు పాల్గొన్నారు

## అందుకే స్టార్ హీరోలు తమ కూతుళ్లను సినిమాల్లోకి పంపరు: జేడీ చక్రవర్తి



ఏప్రిల్ 22 (తెలంగాణ పత్రిక)

ఎప్పుడూ ముక్కుసూటిగా మాట్లాడే సినీ నటుడు జేడీ చక్రవర్తి, తాజాగా ఒక ఇంటర్వ్యూలో తెలుగు సినీ పరిశ్రమలోని కొన్ని చేదు నిజాలను బయటపెట్టారు. ముఖ్యంగా నటీమణులకు ఎదురయ్యే సవాళ్లు, అగ్ర హీరోల ఆలోచనా దృక్పథంపై ఆయన చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. ఇండస్ట్రీలో ఎన్నో అన్యాయాలు జరుగుతున్నాయని, కానీ అవి బయటి ప్రపంచానికి తెలియవని జేడీ పేర్కొన్నారు. తెలిసిన వారు కూడా భయం వల్ల నోరు విప్పరని చెప్పారు. అగ్ర హీరోలు తమ కూతుళ్లను వెండితెరపై చూడటానికి ఎందుకు వెనకాడుతారనే ప్రశ్నపై స్పందిస్తూ... ఇక్కడ ఉండే పరిస్థితులు, ఆడపిల్లల పట్ల ఉండే ధోరణే దానికి ప్రధాన కారణమని అన్నారు. ఇతర భాషల నటీమణులకు ఇచ్చే ప్రాధాన్యత మన తెలుగు అమ్మాయిలకు దక్కడం లేదని, ప్రతిభ ఉన్నా కొన్ని అలిఖిత నిబంధనలు వారిని అడ్డుకుంటున్నాయని నెటిజన్లు వ్యాఖ్యానిస్తున్నారు. గతంలో సీనియర్ నటి రాధికా శరత్ కుమార్ కూడా తన భర్త తమ కుమార్తెను సినిమాల్లోకి పంపడానికి ఇష్టపడలేదని చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటున్నారు.

## సైన్స్ చంద్రుడిపైకి.. నమ్మకం స్వర్గానికి తీసుకెళతాయి : పూరి జగన్నాథ్ కొత్త పాడ్‌కాస్ట్‌లో ఆసక్తికర విశ్లేషణ

ఏప్రిల్ 22 (తెలంగాణ పత్రిక)



సినీ ఇండస్ట్రీలో 26 ఏళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా, 'పూరి మ్యూజింగ్స్' పాడ్‌కాస్ట్‌లో "సైన్స్ అండ్ బిలీఫ్" అనే అంశంపై డైనమిక్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ చేసిన విశ్లేషణ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ ప్రపంచాన్ని మూఢ నమ్మకాలతో కాకుండా శాస్త్రీయ దృక్పథంతో అర్థం చేసుకోవాలని ఆయన బలంగా వాదించారు. "ఏదైనా విషయాన్ని పరిశీలన, పరీక్షలు, ఆధారాలతో నిరూపించేది సైన్స్. ప్రూఫ్, డేటా, ఎక్స్‌పెరిమెంట్స్ లేకుండా దేన్నీ గుడ్డిగా నమ్మకండి" అని పూరి స్పష్టం చేశారు. చేతిలో నుంచి జారిన వస్తువు గ్రావిటీ వల్లే కింద పడుతుంది కానీ, నమ్మకాల వల్ల కాదని ఒక చిన్న ఉదాహరణతో సైన్స్ ప్రాముఖ్యతను వివరించారు. సైన్స్ ఎప్పటికప్పుడు తనను తాను సరిదిద్దుకుంటూ పురోగమిస్తుందని, కానీ నమ్మకాలు, సంప్రదాయాలు మాత్రం మారకుండా ఒకేచోట స్థిరంగా ఉంటాయని అన్నారు. మనిషి జీవితం, ఆలోచనలు, ప్రేమ, భయం వంటి భావోద్వేగాలు కూడా పూర్తిగా బయోలాజికల్ ప్రక్రియలేనని పూరి వివరించారు. ఇవన్నీ మెదడు, న్యూరాన్లు, బయోకెమిస్ట్రీ వల్ల కలిగేవేనని తెలిపారు. మనిషి అనేవాడు ఒక్కరోజులో పుట్టలేదని, బిలియన్ల సంవత్సరాల పరిణామ క్రమం ఫలితమని గుర్తుచేశారు. అందుకే స్కూళ్లు, కాలేజీల్లో నేర్చే సైన్స్‌ను విశ్వసించాలని, సమాజంలో వినిపించే ప్రతిదాన్నీ నమ్మవద్దని సూచించారు. సమాజంలో సైంటిఫిక్ థింకింగ్ పెరగాల్సిన అవసరం ఎంతైనా ఉందని పూరి అభిప్రాయపడ్డారు. "ఎవరైనా దెయ్యం ఉందని చెబితే, దానికి ఎవిడెన్స్ ఏదని ప్రశ్నించండి. ఆధారాలు లేకపోతే ఆ విషయాన్ని పెండింగ్‌లో పెట్టండి" అని సలహా ఇచ్చారు. భూమి బల్లపరుపుగా ఉందని ఇప్పటికీ నమ్మే వారు ఉన్నారని, అందుకే లాజికల్ థింకింగ్ చాలా ముఖ్యమని అన్నారు. చివరగా "సైన్స్ మిమ్మల్ని చంద్రమండలానికి తీసుకెళ్తే.. నమ్మకం మిమ్మల్ని స్వర్గానికి తీసుకెళుతుంది" అంటూ తనదైన శైలిలో తన మాటలను ముగించారు.

## టాలీవుడ్‌లో క్రేజీ కాంబినేషన్...

ఏప్రిల్ 22 (తెలంగాణ పత్రిక)



నందమూరి బాలకృష్ణ తన జోరును కొనసాగిస్తున్నారు. వరుస విజయాలతో ఫుల్ ఫామ్‌లో ఉన్న ఆయన, తన తదుపరి చిత్రానికి సంబంధించి ఓ క్రేజీ కాంబినేషన్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ఓ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో నటిస్తున్న బాలకృష్ణ, ఆ తర్వాత సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ కొరటాల శివతో పనిచేయబోతున్నారు. ఈ వార్త ప్రస్తుతం టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. సినీ వర్గాల నుంచి అందిన విశ్వసనీయ సమాచారం ప్రకారం బాలకృష్ణ తదుపరి చిత్రం కొరటాల శివ దర్శకత్వంలో ఖరారైంది. నిజానికి ఈ ప్రాజెక్ట్ కోసం వివేక్ ఆత్రేయ, విజయ్ కనకమేడల వంటి యువ దర్శకుల పేర్లు పరిశీలనకు వచ్చినప్పటికీ, కొరటాల శివ వినిపించిన కథాంశానికి బాలయ్య పూర్తిస్థాయిలో కనెక్ట్ అయినట్లు తెలుస్తోంది. ప్రముఖ నిర్మాత సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని నిర్మించనుండగా, త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. 'అఖండ'తో మొదలుపెట్టి 'వీరసింహారెడ్డి', 'భగవంత్ కేసరి' వంటి చిత్రాలతో హ్యాట్రిక్ విజయాలు అందుకున్న బాలయ్య, అరవై ఏళ్లు దాటినా కుర్ర హీరోలకు దీటుగా సినిమాలు చేస్తున్నారు. మరోవైపు కొరటాల శివ తనదైన ప్రత్యేక శైలితో ఇండస్ట్రీలో నిలిచారు. 'మిర్చి', 'శ్రీమంతుడు', 'జనతా గ్యారేజ్' వంటి బ్లాక్‌బస్టర్లతో కమర్షియల్ హంగులతో పాటు బలమైన సందేశాన్ని ఇవ్వడంలో ఆయన దిట్ట. 'ఆచార్య'తో కాస్త తడబడ్డా, 'దేవర' చిత్రంతో ప్రపంచవ్యాప్తంగా భారీ విజయాన్ని నమోదు చేసి తన సత్తాను మరోసారి నిరూపించుకున్నారు. మాస్ పల్స్ తెలిసిన బాలకృష్ణ ఇమేజ్‌కి, హీరోను పవర్‌ఫుల్‌గా చూపిస్తూనే కథలో సందేశాన్ని మిళితం చేసే కొరటాల మార్క్ తోడైతే బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులు ఖాయమని అభిమానులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ పవర్‌ఫుల్ కాంబినేషన్‌పై ట్రేడ్ వర్గాల్లో సైతం భారీ అంచనాలు నెలకొన్నాయి. పక్కా కమర్షియల్ ఫార్మాట్‌లో బాలకృష్ణను కొరటాల ఎలా ప్రెజెంట్ చేస్తారన్నది ఆసక్తికరంగా మారింది.

## హాట్ స్టార్‌కి నివిన్ పౌలీ పొలిటికల్ థ్రిల్లర్!

ఏప్రిల్ 22 (తెలంగాణ పత్రిక)




మలయాళంలో నివిన్ పౌలీ తనదైన మార్క్ చూపిస్తూ ముందుకెళుతున్నాడు. లాంగ్వేజ్ కి తగిన పాత్రలను ఎంచు కుంటూ ఆకట్టుకుంటున్నాడు. సహజం గా అనిపించే ఆయన నటనకి చాలామంది అభిమానులు ఉన్నారు. ఇక థియేటర్స్‌లోనే కాకుండా ఓటీటీలలోను ఆయన సినిమాలకి మంచి ఆదరణ లభిస్తోంది. అలాంటి నివిన్ పౌలీ నుంచి వచ్చిన తాజా చిత్రంగా 'ప్రతిఛాయ' కనిపిస్తుంది. పొలిటికల్ థ్రిల్లర్ జోనర్లో ఈ సినిమాను ఉన్నికృష్ణన్ తెరకెక్కించాడు. మార్చి 26వ తేదీన ఈ సినిమాను థియేటర్లలో విడుదల చేశారు. పొలిటికల్ డ్రామాను నడిపించిన తీరుకు దర్శకుడికి .. ఆ పాత్రలో ఒదిగిపోయినందుకు నివిన్ పౌలీకి అభినందనలు లభించాయి. అలాంటి ఈ సినిమా ఈ నెల 24వ తేదీ నుంచి జియో హాట్ స్టార్ లో స్ట్రీమింగ్ కానుంది. అందుకు సంబంధించిన అధికారిక ప్రకటన వచ్చేసింది. విష్ణు అగస్త్య .. సబితా ఆనంద్ .. హరిశ్రీ అశోకన్ ఇతర ముఖ్యమైన పాత్రలను పోషించారు. కథలోకి వెళితే .. కేరళ ముఖ్యమంత్రి వర్గీస్ కి ఇద్దరు కొడుకులు. మొదటి నుంచి కూడా జాన్ రాజకీయాలకు దూరమే. ప్రస్తుతం అతను ఐటీ రంగంలో ఉంటాడు. తండ్రిపై లైంగిక వేధింపుల ఆరోపణలు రావడం .. ఆయన రాజీనామా చేయడం. ఆ మనస్తాపంతో చనిపోవడం చకచకా జరిగిపోతాయి.

## నెట్ ఫ్లిక్స్ సెంటర్ కి హారర్ కామెడీ థ్రిల్లర్ .. 'రాకాస'



ఏప్రిల్ 22 (తెలంగాణ పత్రిక)

నిహారిక కొణిదెల ఒక వైపున వెబ్ సిరీస్ లను .. మరో వైపున చిన్న సినిమాలను నిర్మిస్తూ వెళుతోంది. యూత్ ను దృష్టిలో పెట్టుకుని ఆమె నిర్మిస్తున్న సిరీస్ లు .. సినిమాలు మంచి ఆదరణ పొందుతున్నాయి. అలాంటి నిహారిక ఉమేశ్ కుమార్ బన్సాల్ తో కలిసి నిర్మించిన సినిమానే 'రాకాస'. హారర్ కామెడీ థ్రిల్లర్ జోనర్లో రూపొందిన ఈ సినిమా, ప్రమోషన్స్ జోరు కారణంగా మంచి బజ్ తెచ్చుకుంది. సంగీత్ శోభన్ – నయన్ సారిక జంటగా నటించిన ఈ సినిమా, ఏప్రిల్ 3వ తేదీన థియేటర్లకు వచ్చింది. కంటెంట్ కనెక్ట్ కావడంతో, ఈ సినిమా గట్టిగానే వసూలు చేసింది. నిహారిక కొణిదెలకి ఈ విజయం మంచి ఉత్సాహాన్ని ఇచ్చింది. ఈ సినిమా ఓటీటీ హక్కులను 'నెట్ ఫ్లిక్స్' వారు దక్కించుకున్నారు. ఈ నెల చివరివారంలోగానీ .. మే మొదటివారంలోగాని ఈ సినిమా అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని అంటున్నారు. త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడనుందని అంటున్నారు. కథానాయకుడైన వీరూ, తాను ప్రేమించిన అమ్మాయి కోసం విదేశాల నుంచి వస్తాడు. ఆమెకి మరొకరితో పెళ్లి జరగనుందని తెలిసి బిత్తరపోతాడు. ఆ పెళ్లిని ఆపేయడం కోసం చేసే ప్రయత్నంలో సుబ్బలక్ష్మితో ప్రేమలో పడతాడు. ఆ ఊరు ఆచారం ప్రకారం వీరూ రాక్షస గుహలోకి అతనికి ఆహారంగా వెళ్లవలసి వస్తుంది. అక్కడ ఏం జరుగుతుంది? అతనిని కాపాడటం కోసం సుబ్బలక్ష్మి ఏం చేస్తుంది? అనేది కథ.

## ప్రియాంక చోప్రా 'సిటాడెల్ 2' వచ్చేస్తోంది..

ఏప్రిల్ 22 (తెలంగాణ పత్రిక)




గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా ప్రధాన పాత్రలో నటించిన యాక్షన్ సిరీస్ 'సిటాడెల్' రెండో సీజన్ కోసం ఎదురుచూస్తున్న అభిమానులకు ప్రైమ్ వీడియో శుభవార్త చెప్పింది. ఈ స్పై థ్రిల్లర్ సిరీస్ సీజన్ 2 విడుదల తేదీని అధికారికంగా ప్రకటించింది. యాక్షన్ ప్యాక్డ్ ట్రైలర్‌ను విడుదల చేస్తూ, 2026 మే 6న అన్ని ఎపిసోడ్లను ఒకేసారి ఓటీటీలో రిలీజ్ చేయనున్నట్లు తెలిపింది. ప్రపంచవ్యాప్తంగా 240కి పైగా దేశాల్లో ఈ సిరీస్ స్ట్రీమింగ్ కానుంది. "కొత్త టీమ్. కొత్త మిషన్. సిటాడెల్ కొత్త సీజన్. మే 6న కేవలం ప్రైమ్ వీడియోలో" అంటూ మేకర్స్ సోషల్ మీడియాలో ఈ విషయాన్ని పంచుకున్నారు. మొదటి సీజన్ కథకు కొనసాగింపుగా సీజన్ 2 ఉండనుంది. శక్తివంతమైన కుటుంబాల అండతో నడిచే మాంటికోర్ అనే సంస్థ చేతిలో నాశనమైన 'సిటాడెల్' అనే గూఢచార సంస్థ ఏజెంట్ల కథే ఇది. మాంటికోర్ నుంచి కొత్త ముప్పు ఎదురవ్వడంతో, మాజీ ఏజెంట్లయిన మేసన్ కేన్ (రిచర్డ్ మ్యాడెన్), నదియా సిన్హ్ (ప్రియాంక చోప్రా), బెర్నార్డ్ ఓర్లిక్ (స్టాన్లీ టుస్సి) మళ్లీ రంగంలోకి దిగుతారు. ఈసారి మానవాళి భవిష్యత్తును మార్చేసే ఓ కుట్రను ఆపేందుకు, ప్రపంచవ్యాప్తంగా కొత్త ఏజెంట్లను నియమించుకుని ఒక టీమ్‌ను సిద్ధం చేసే మిషన్‌ను వీరు చేపడతారు. మొదటి సీజన్‌లో కనిపించిన లెస్లీ మ్యాన్‌విల్, యాష్లీ కమింగ్స్ వంటి వారు ఈ సీజన్‌లోనూ కొనసాగనున్నారు. వీరితో పాటు మెర్లే డాండ్రిడ్జ్, గాబ్రియేల్ లియోన్ వంటి కొత్త నటీనటులు కూడా చేరారు. రూసో బ్రదర్స్‌కు చెందిన ఏజీబీవో, అమెజాన్ ఎంజీఎం స్టూడియోస్ ఈ సిరీస్‌ను నిర్మించాయి. డేవిడ్ వెయిల్ షోరన్నర్‌గా వ్యవహరిస్తున్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143